VISALAANDHRA Phone No. 75301

ఉదయం

★ ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర
మనియార్డరు/పోస్టుద్వారా
నెలకు రు. 4-70 రు. 5-00
3 నెలలకు 14-00 15-00
6 నెలలకు 28-20 30-00
సంవత్సరమునకు 56-40 60-00
దినపత్రికకు 15 పైసలు
ఆదివారంసంచికకు 20 పైసలు
పండా వివరాలు

703921

గుణము రొదువు
లక్షలాదులు నుపయోగించు
సాధారణము పాకెట్టు
నంజుగూడు పండ్లపొడి
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అత్యమంత్రిక్ నరముల బలవృద్ధి టానిక్
అరోగ్యమును వృద్ధిపరచును
బంగారమలక తైలము
మా స్టాకిస్టులుగా వుండుట మీ కిష్టమేనా ?

సంచిక 22 సంపుటి 145 | విజయవాడ 9—8—72 బుధవారం | 6 పేజీలు 15 పై.

ధరల తగ్గింపుకు చిట్కా



నిత్యజీవితావసర వస్తువుల ధరల అదుపులో ప్రభుత్వ వైఫల్యం

రాజ్యసభలో వివిధ పక్షాల సభ్యుల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 8

అత్యవసర వస్తువుల ధరలను అదుపులో పెట్టడంలో విఫలమైనందుకు నేడు రాజ్య సభలో ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించారు.

ఈ సమస్యపై స్వతంత్ర సభ్యుడు శ్రీ లోకనాథ్‌మిశ్రా చర్చను ప్రారంభించారు పండగిగబడిఒడిదుడుకులకారణంగా వస్తువులధరలు పెరిగి పోతున్నాయని ప్రభుత్వంచేస్తున్న వాదనను ఆయనఖండించారు.

లోప భూయిష్టమైన ఆర్థిక విధానాల కారణంగానే ధరలు పెరిగిపోతున్నాయని ఆయన అన్నారు.

ప్రణాళికేతర వ్యయాలు పెరగడం, లోప భూయిష్టమైన ప్రణాళికా విధానం, లోటు బడ్జెట్, రాష్ట్రాల ఓవర్ డ్రాఫ్టులు, పారిశ్రామిక ఉత్పత్తిలో హెచ్చుతగ్గులు, రైల్వేల అశాంతి వగైరా అంశాల కారణంగా ధరలు వికటితంగా పెరిగిపోతున్నాయని లోకనాథ్‌మిశ్రా విమర్శించారు.

దక్షిణాఫ్రికాలో బానిస విధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 8

మైనారిటీ శ్వేతజాతివర్గంఅధికారంలో ఉన్న దక్షిణాఫ్రికాలో ఇప్పటికీ బానిస విధానం అమలులో ఉంది

మానవ హక్కుల కమిషన్ ఆఫ్రికా దేశాల్లో జరుపుతున్న సాక్ష్య సేకరణ కార్యక్రమంలో పై విషయం వెల్లడైంది.

దక్షిణాఫ్రికా నల్ల జాతికి చెందిన బోకుజ్వయో అనేవ్యక్తికమిషన్ ముందు సాక్ష్యమిస్తూ ఇలాచెప్పాడు. "జైళ్ళలో వున్న నల్ల వ్యవసాయ కార్మికులను తెల్ల రైతులు డబ్బుపెట్టి కొంటున్నారు. ఆ డబ్బుకూడా ఎంతోకాదు.

ఒక్కొక్క రోజుకు కేవలం 28 అమెరికా సెంట్లు ఇచ్చి నల్ల వ్యవసాయ కార్మికులను కొనుగోలు చేస్తున్నారు"

దక్షిణాఫ్రికా పౌరుడు కుజ్వాయో తన సాక్ష్యాన్ని కొనసాగిస్తూ ఇంకా ఇలా చెప్పాడు:

ఉదాహరణకు నన్నుకూడా జైలు నుంచి పరిశ్రమ యజమాని ఒకడు కొన్నాడు. తెల్లయజమానులు నల్లవారిని కొనడం ఎంత సహజమో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంకూడా అంతే సహజం.

క్రమశిక్షణ చర్యలంటే వారి కిష్టం వచ్చినట్లు చావబాదడం. అలా చనిపోయిన ఘటనలు చాలా ఉన్నాయి. కూడా. ఇటీవల దక్షిణాఫ్రికాలో ఒక చోట గని కార్మికులు సమ్మె చేశారు. సమ్మె చేసిన వారిని సైనికులు చావబాదారు కొంతమందిని పిట్టల్ని కాల్చినట్లు కాల్చి చంపారు గాయపడ్డ వారికి కనీసం అనుపత్రి మొహంకూడా చూపలేదు. సైనికుల హత్యాకాండకు తట్టుకోలేక అనేకచోట్ల కొన్ని తెగలకు తెగలే సొంత వూర్లు వదలి పారిపోతున్నారు"

ఆగస్టు 10, 11 తేదీల్లో గుంటూరులో పికెటింగ్

పట్టణ కమ్యూనిస్టు పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ నిర్ణయం

గుంటూరు, ఆగస్టు 8

భూ పరిమితి బిల్లులోని లొసుగుల తొలగింపును డిమాండు చేస్తూ ఆగస్టు 10, 11 తేదీలలో పికెటింగ్ జరపాలని, ఆగస్టు 15 తేదీన ప్రదర్శన జరపాలని గుంటూరు పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజింగ్‌కమిటీ తన్న ఇక్కడ సమావేశమై నిర్ణయించింది

ఆగస్టు 10 వ తేదీన గుంటూరులాలాకా ఆఫీసు ఎదుట, 11 వ తేదీన గుంటూరు జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట పట్టణ ఆర్గనైజింగ్ కమిటీ నాయకత్వాన పికెటింగ్ జరుగుతుందని ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ శ్రీ వి. గంగాధరరావు తెలియజేశారు

ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు దాన్యతలు తీసుకొని వివిధ పేటలలో కార్యక్రమాన్ని సాగిస్తున్నారు.

ఆగస్టు 15వ తేదీన ప్రదర్శన, బహిరంగ సభ జరపడానికి కూడ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది.

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన గ్రామీణ ప్రాంతంలో సాగుతున్న ఆందోళనకు సరళ విధాలా సహకరించాలని పట్టణ ప్రజలకానికి, కార్మికవర్గానికి ఆర్గనైజింగ్ కమిటీ పిలుపునిచ్చింది.

విద్యార్థుల అధ్వర్యాన కాలేజి

తిరువనంతపురం, ఆగస్టు 8

దేశంలో ప్రవర్తమానంగా హూర్తిగా విద్యార్థులే నిర్వహించే "విద్యార్థుల కాలేజ్"ని రేపిక్కడ ప్రారంభించ బడుతుందని నేడిక్కడ ప్రకటించారు.

రాష్ట్రంలో ప్రైవేట్ కాలేజీలను మేనేజ్‌మెంట్లు మూసివేస్తున్నా ప్రభుత్వం చేపట్టిన ప్రత్యామ్నాయ చర్యలలో భాగంగా యీ కాలేజీని ఏర్పాటుచేశారు.

ఈ కొత్త కాలేజీ సక్రమంగా నిర్వహించటంలో సహాయం చేసేందుకు, కేరళ యూనివర్శిటీ సీనియర్ ప్రొఫెసర్‌లు వంపుతుంది. కాలేజీలో బధ్యిలకూడ పనిచేసేందుకు అంగీకరించిన మెడికల్ లెక్చరర్లు యూనివర్శిటీలోని వివిధ శాఖలలో పనిచేస్తున్నారు.

మహారాష్ట్రలో మద్యనిషేధం రద్దు

బొంబాయి, ఆగస్టు 8

మహారాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో దాదాపు మద్యనిషేధాన్ని రద్దు చేసింది

సవరించబడిన "ఆరోగ్య పర్మిట్" పథకం ప్రకారం 21 సంవత్సరాలు దాటిన ప్రతి వ్యక్తి మద్యం పుచ్చుకునేందుకు అర్హుడు

శాసనసభలో మద్య నిషేధశాఖ మంత్రి డాక్టర్ యం. వి. పోపట్ ప్రకటించిన కొత్త మద్య నిషేధ విధానం ప్రకారం ఎటువంటి షరతులు లేకుండా మద్యపాన పర్మిట్లు యిస్తారు. అయితే తాగి రోడ్లమీద అసహ్యంగా ప్రవర్తించేవారిపై కఠిన చర్యలను ప్రభుత్వం చేపడుతుందని మంత్రి ప్రకటించారు

మహారాష్ట్రలో 1959 లో మద్యనిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టారు ప్రస్తుతం కల్లు, బీర్ తాగటంపై నిషేధం లేదు

రాజమండ్రి జైలులో నక్సలైట్ ఖైదీల నిరాహార దీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 8

సరైన వైద్య సహాయం చేయాలని, తగినంత ఆహారాన్ని యివ్వాలని కోరుతూ రాజమండ్రి సెంట్రల్ జైలులో నక్సలైట్, యింకా యితర ఖైదీలు ఆగస్టు 4 వ తేదీ నుండి నిరాహార దీక్షప్రారంభించారు.

నిరాహారదీక్షలో యం శంకరరెడ్డి, బి రమణారెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొంటున్నారు.

బంగ్లాదేశ్‌కు పెరు గుర్తింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 8

బంగ్లాదేశ్‌కు పెరు గుర్తించింది.

పెరు దాదాపు లిబియాలో పి దేశాలు గుర్తించి మంత్రిత్వశాఖయిమోదించిన ప్రకటనను ఢిల్లీలో పెరు రాయబార కార్యాలయం విడుదల చేసింది.

వనస్పతి ధర హెచ్చింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 8

వనస్పతిధరను దేశంలోని పలుగుడుండలాలలో కిలో 20 పైసలచొప్పున పెంచినట్లు ప్రభుత్వ వర్తకులకు తెలియచేశారు

ధరహెచ్చింపు యీరోజునుండే అమలులోకి వస్తుంది నేటినెగనూనెల ఉత్పత్తి వ్యయం పెరుగుదలమ్మట్టా యీ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు.

1973-74 నాటికి 30 లక్షల మెగావాట్ల విద్యుత్ కొరత

లోక్‌సభలో శ్రీ కె. యల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 8

1973-74 నాటికి దేశంలో 20 లేక 30 లక్షల మెగావాట్లు విద్యుత్ కొరత యేర్పడుతుందని నేటి లోక్‌సభలో కేంద్ర విద్యుత్ మంత్రి శ్రీ కె యల్. రావు తెలిపారు.

ఇడిక్కి, కల్పాకం ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా పూర్తయితే విద్యుత్‌కొరత సమస్య కొంతవరకు పరిష్కరింప బడుతుందని శ్రీ కె. యల్. రావు అన్నారు.

లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన పై విషయం తెలిపారు

అంతకుముందు అన్నిఎజ్జాలకు చెందిన సభ్యులు విద్యుత్ కొరత సమస్య పట్ల తీవ్రమైన ఆందోళన ప్రకటించారు.

విద్యుత్ కొరతను తీర్చేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పలుగత సంవత్సర ప్రణాళిక ముగిసే నాటికి దేశంలో మొత్తం 2-3 కోట్ల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తిచేసేందుకు లక్ష్యం నిర్దేశించుకోగా, 1. కోట్ల మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి కావున్నదని శ్రీ కె ఎల్. రావు తెలిపారు. శ్రీ జ్యోతిర్మయిదాసు ప్రశ్నకు సమాధానంగా పై విషయం చెప్పారు.

6వ ప్రణాళికలో 4 కోట్ల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు కార్యక్రమాలను రూపొందిస్తున్నదని మరొక సభ్యుని ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు

శ్రీ ఇంద్రజిత్‌గుప్తా ప్రశ్న

అన్నిచోట్ల అంతరరాష్ట్ర గ్రిడ్‌లను ఏర్పాటు చేయలేక పోయినందువల్ల విద్యుత్ కొరత ఏర్పడిందా? అని కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా ప్రశ్నించారు.

దేశమంతటా అంతర్ రాష్ట్ర గ్రిడ్‌లు ఉన్నాయని, యిటీవల మైసూరు రాష్ట్రం నుంచి గుజరాత్ రాష్ట్రానికి, కేరళ రాష్ట్రం నుంచి మధ్యప్రదేశ్‌కు విద్యుత్‌ను సరఫరా చేయడం జరిగిందని డాక్టర్ కె. ఎల్ రావు సమాధానమిచ్చారు

కొన్ని విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం జరుగుతున్న మాట వాస్తవమేనని శ్రీ సురేంద్ర మహంతి ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు.

విదేశీ సిగరెట్లు స్వాధీనం

నాంపల్లి ప్రాంతంలో

హైదరాబాద్, ఆగస్టు 8

నిన్న యిక్కడి నాంపల్లి ప్రాంతంలో ఒక కారు నుంచి రు 10 వేల విలువగలిగిన ఇంగ్లండులో తయారైన సిగరెట్లను కస్టమ్స్ సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు

అధికారులు కారును స్వాధీనం చేసుకొని దర్యాప్తు సాగిస్తున్నారు.

స్వాతంత్ర్య యోధులకు పప్పు, బెల్లంతో ఢిల్లీలో స్వాగతం

న్యూఢిల్లీ, ఆగస్టు 7

రేపు ఢిల్లీ వచ్చే స్వాతంత్ర్య సమర యోధులకు గతంలో వారనుభవించిన పాత కాలపు జైలు జీవితాన్ని గుర్తుకు తెచ్చేందుకు, సాంప్రదాయకంగా పప్పు, బెల్లం యిచ్చి ఆహ్వానించుతారు.

ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ మీర్‌ముస్తాక్‌అహమ్మద్ ఈ రోజు పత్రికావిలేకరులతో ఈ విషయాన్ని తెలియజేస్తూ, దాదాపు 2 వేలమంది స్వాతంత్ర్య యోధులు ఢిల్లీ రాగలరని తెలియ జేశారు

స్వాతంత్ర్యపోరాట గీతాలను ఆలపిస్తూ, స్వాతంత్ర సమర యోధులను ఆహ్వానించ తారని తెలిపారు

స్వాతంత్ర్య సమరయోధులను ఆహ్వానిస్తూ రాష్ట్రపతి వి.వి.గిరి, ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ నుండి సందేశాలు అందినట్లు శ్రీ అహమ్మద్ తెలియ చేశారు.

ఎస్.డి.కంటి అనుపతి సూపర్నెంట్‌కు ఆహ్వానం

హైదరాబాద్, ఆగస్టు 8

ఈ నెల 11 న కొలంబోలో జరగబోయే శ్రీ లంక నేత వైద్యుల 14 వ వార్షికోత్సవానికి ప్రారంభోత్సవం చేయవలసిందిగా ఎస్. డి కంటి అస్పత్రి సూపర్నెంట్ డాక్టర్ పి. పి. శివారెడ్డికి ఆహ్వానం వచ్చింది.

త్వరలో సాదత్‌తో ముజిబ్ చర్చలు

కైరో, ఆగస్టు 8

బంగ్లా ప్రధాని షేక్ ముజిబుర్ రహ్మాన్ లండన్ నుంచి తిరిగి వచ్చేటప్పుడు కైరోలో ఆగి, ఈ టిప్పు అధ్యక్షుడు సాదత్‌తో చర్చలు జరుపుతారని నేడు అరబ్‌అధికారులు తెలిపింది.

బంగ్లా ప్రధాని ప్రస్తుతం లండన్‌లో చికిత్స పొందుతున్న విషయం పాఠకులకు తెలిసిందే.

నాగాలాండ్ ముఖ్యమంత్రి పై అజ్ఞాత నాగాల కాల్పులు

కొద్దిలో తప్పిన ప్రమాదం; ముగ్గురు మృతి

కోహిమా, ఆగస్టు 8

నాగాలాండ్ ముఖ్యమంత్రి హోకిషే సెమా, ఆయన బృందం ప్రయాణం చేస్తున్న కారుపై అజ్ఞాత నాగాలు కాల్పులు జరపగా వెంట్రుకవాసిలో ముఖ్యమంత్రికి ప్రమాదం తప్పినప్పటికీ, ఆయన బృందంలోని ముగ్గురు సభ్యులు కాల్పులలో చనిపోయారు.

ఇక్కడకు 7 మైళ్ళ దూరంలోగల లాన్ మతి గ్రామం వద్ద జరిగిన కాల్పులలో ముఖ్యమంత్రి దుర్మార్గపు గాయాలు తగిలినట్లు ఇక్కడ అధికార ప్రతినిధి తెలియ చేశారు.

ముఖ్యమంత్రి సెమా గాయాలు తగలకుండా తప్పించుకోగలిగారు. కాల్పులలో మరో వ్యక్తి దూడ గాయపడ్డాడు.

ముఖ్యమంత్రి దిమాపూర్‌నుండి వస్తుండగా అజ్ఞాత నాగాలు ద్విముఖ దాడిజరిపి సెమావాడిగార్డును, డ్రైవర్‌ను ఒకపోలీసును చంపివేశారు మరో పోలీసు కాల్పులలో చెయ్యిని కోల్పోయాడు. ముఖ్యమంత్రి కుడి కాలికి దెబ్బతగిలి మరో ముగ్గురు గాయపడ్డారు.

ముఖ్యమంత్రిదాడు, డ్రైవర్‌కాడు బాగా దెబ్బతిన్నవి. గాయపడినవారిని అస్పత్రిలో చేర్చారు.

ఇక్కడినుండి పడిన జరిగిన ప్రదేశానికి పోలీసులను తరలించారు. కాల్పులు జరిపిన వారిని పట్టుకునేందుకు తీవ్రంగా గాలింపు జరుగుతున్నది

సెలెక్టు కమిటీ సమావేశం ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 8

ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (వ్యవసాయ భూ కమతాలపై పరిమితి) బిల్లు డాయింట్ సెలెక్టుకమిటి మూడురోజుల సమావేశం నేడిక్కడ ప్రారంభ మయింది.

భూసంస్కరణల బిల్లుపై ప్రజలు వ్రాతపూర్వకంగా చేసేఅభ్యర్థనలను సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తుంది.

బిల్లుపట్ల ఆసక్తిగల వ్యక్తులు, సంస్థలు తమ అభ్యర్థనలను వ్రాతపూర్వకంగా ఆగస్టు 11వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంటలోపల రెజిస్ట్రేటర్ కార్యాలయానికి పంపవచ్చును లేదా స్వయంగా వచ్చి యివ్వవచ్చును.

ఆగస్టు 10 న తరగతులకు హాజరు కావద్దు

మతతత్వ వ్యతిరేకదినం సందర్భంగా

హైదరాబాద్, ఆగస్టు 8

ఈ నెల 10 వ తేదీ మతతత్వ వ్యతిరేక దినం పాటించవలసిందిగా ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులు ఇచ్చిన పిలుపును సంపూర్ణభావ సూచకంగా ఆరోజున క్లాసులను బహిష్కరించవలసిందిగా మూడు విద్యార్థి సంఘాలు పిలుపిచ్చాయి

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్రశాఖ, సోషలిస్టు యూత్ ఫోరమ్‌లు ఈ పిలుపిచ్చాయి.

మతతత్వ సంస్థలను నిషేధించవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అదే రోజున నిజాంకాలేజిగ్రౌండ్స్‌లో ఉదయం 11½ గంటలకు జరిగే సభలో అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా విద్యార్థులకు పై సంఘాలు పిలుపిచ్చాయి.

రక్షణశాఖకు మిగులు భూముల అప్పగింత

పరీక్ష తోట మహారాజాప్రయత్నాలు

రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాంకు కమ్యూనిస్టు నాయకులు శ్రీ సత్యపాల్ డాంగ్ లేఖ

చండీగఢ్ ఆగస్టు 7

పరీక్షతోట మహారాజా తమకున్న అదనపు భూములను, రక్షణ మంత్రిత్వశాఖకు అప్పగించాలని దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వాలు జమ్మూకాశ్మీరుకు తెలియజేసినట్లు వార్తలు వచ్చాయి. కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ సత్యపాల్‌డాంగ్ రక్షణశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాంకు ఒక లేఖ వ్రాశారు

ఈ సమాచారం తమ పార్టీకి విశ్వసనీయమైన వర్గాల ద్వారా అందిందని తెలిపారు

ప్రస్తుతంలో వున్న కొంతమంది ఉన్నతాధికారులు, మహారాజాకు పట్ల అనుకూల దృక్పథి కలిగివున్నట్లు తెలుస్తున్నదని అన్నారు.

వాస్తవంగా భూమి రక్షణశాఖకు అవసరముంటే, గరిష్టపరిమితిని ఉల్లంఘించుటకు మహారాజాకు సహకరించటం. పరీక్షతోట దరఖాస్తు అదనంగా చెల్లింపబడుచు కోవటం న్యాయం కాదన్నారు.

ఈ విషయాన్ని మంత్రి స్వయంగా పరిశీలించి, ఈవిషయంకోసం జరక్కుండా చూడాలిందిగా శ్రీ డాంగ్ ఆ లేఖలో కోరారు.

నాణ్యత మాన్పట్టి
Panama 20
CIGARETTES
ఖ్యాతి తెచ్చింది
లక్షలాది ప్రజలు

పనామా సిగరెట్
గోల్డెన్ టొబాకో కంపెనీ లిమిటెడ్, బొంబాయి-56
పూర్తిగా భారతీయమైనది—యాజమాన్యం, అజమాయిషీ, నిర్వహణ, సాంకేతిక నైపుణ్యం.
GT (P)-706-TEL

కరువు, వరదల నివారణకు సమగ్ర పథకం

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ డి. కె. పాండా ప్రభృతుల డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 8

వరదలు, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు మొత్తం దేశానికి ఒక సమగ్ర పథకాన్ని ప్రభుత్వం రూపొందించాలని నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ డి. కె. పాండా కోరారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో వచ్చిన వరదల పరిస్థితిపై చర్చను శ్రీపాండా ప్రారంభిస్తూ అస్సాం, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, బీహార్‌లలో వచ్చిన వరదలపై ప్రభుత్వం తయారు చేసిన నివేదిక వాస్తవానికి దగ్గరగా లేదన్నారు.

అస్సాంలో వరదలవల్ల 50 లక్షల మంది నష్టపోయారు. అయితే అవసరాల మేరకు సహాయం అర్థించుకొనడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమయిందన్నారు.

వరదలు ప్రాణాలను, ఆస్తులను అపారమైన నష్టాన్ని కలిగించాయి. ప్రతి సంవత్సరం వరదలవల్ల రు. 120 కోట్ల నష్టం జరుగుతున్నది. అందువల్ల వరదలను అరికట్టేందుకు కార్యక్రమ చర్యలు తీసుకోవాలని శ్రీ పాండా కోరారు. వివిధ మంత్రిత్వాలయ సమన్వయంతో ఒక సమగ్ర పథకాన్ని వెంటనే ప్రభుత్వం చేపట్టాలని శ్రీ పాండే డిమాండ్ చేశారు.

చర్చలో పాల్గొన్న యింకా అనేకమంది ప్రతిపక్ష, ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ తాము కోరినట్లుగా కరువు, వరద పరిస్థితుల నివారణకు తగిన చర్యలు తీసుకోవటంలో ప్రభుత్వం విఫలమయిందన్నారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ యస్. డి. కొటాకి మాట్లాడుతూ వరద పరిస్థితిపై ప్రభుత్వం చేసిన ప్రకటన జరిగిన విపత్తు వస్తానికి అనుగుణంగా లేదన్నారు.

రు. 470 కోట్ల పన్నుల బకాయిలు

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ఈసంవత్సరం మార్చిఆఖరుకు ప్రత్యక్ష పన్నులరూపాయిలు రు. 470.00 కొట్ల మేరకు వున్నట్లు యీ రోజు రాజ్యసభలో ఆర్థిక మంత్రి శ్రీ పై. వి. దాదన్ తెలియచేశారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ బాలచంద్ర మీనన్ మరో ముగ్గురి ప్రశ్నకు సమాధానమిస్తూ పై విషయాన్ని ఆర్థికమంత్రి తెలియచేశారు.

పెన్షన్‌దార్లకు భత్యం

పెన్షన్‌దార్లకు అదనంగా కరువుభత్యాన్ని యిచ్చే విషయం ప్రభుత్వం పరిశీలించేదా లు.

పేదరైతు యిల్లు పీకివేయించేందుకు

సుతాధికార్ల యత్నం

పమిడిపాడు గ్రామంలో

పమిడికొండ, ఆగస్టు 7

గుంటూరుజిల్లా పెనుకొండ తాలూకా పమిడిపాడు గ్రామంలో వట్టికొండ వెంకటేశ్వర్లు అనే పేద రైతు యిల్లు పీకించేందుకు కొందరు మతాధికారులు పై అధికారుల అండతో ప్రయత్నిస్తున్నారు.

ఈ పేద రైతుకు 1969 సెప్టెంబరులో ఆర్. సి. నెంబరు 4516/69 బి. 3 పట్టాను 3 సెంటరు సర్వరాయపేట రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు ఇచ్చారు. అందులో ఆ రైతు యిల్లు వేసుకొని వుంటున్నారు.

10 రోజుల క్రితం "దర్శివద్ద రగడపెనె పుంచవారిది" గ్రామంలోని భూస్వాములైన గుత్తా వెంకటేశ్వర్లు, చిన్నయ్య, పాపిరెడ్డి తదితరులు మరికొందరు దౌర్జన్యంగా గుడిసెను పీకివేయుటకు వచ్చి దౌంగులు లాగగా అంతలో సమీపంలోని పేద ప్రజలు ఆ ప్రయత్నాన్ని నివారించారు.

కనుక జిల్లా కలెక్టరు యీ విషయమై కలుగజేసుకొని పేద రైతుకు న్యాయం కలుగజేయాలని పేద ప్రజలు కోరుతున్నారు.

శాసనమండలినుంచి సెలెక్టుకమిటీసభ్యులు

హైదరాబాద్, ఆగస్టు 7

ఆంధ్రప్రదేశ్ భూకమతాల గరిష్ట పరిమితి చట్టం సెలెక్టు కమిటీలో శాసనమండలి నుంచి యీ క్రింది సభ్యులు వుంటారు.

శ్రీ పై. వి. కృష్ణారావు, శ్రీ గంటా కృష్ణమూర్తి, శ్రీ ఒబయ్య, శ్రీమతి కనకదుర్గమ్మ, శ్రీ రామ్‌దేవ్ రెడ్డి, యల్. యస్. యస్.

కోటి రూపాయల వ్యయంతో మంచినీటి బావుల త్రవ్వకం

శ్రీకాకుళం జిల్లాలో

శ్రీకాకుళం, ఆగస్టు 7

శ్రీకాకుళంజిల్లాలో మంచినీటి బావుల త్రవ్వకం, తదితర కార్యక్రమాలకు కోటి రూపాయలను ఖర్చుచేయటం జరుగుతుందని జిల్లా కలెక్టరు శ్రీ యస్. వి. పుణుషోత్తమ నాయుడు నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్ నుంచి తెప్పించిన అయిదు రిగ్గులను బావుల త్రవ్వకానికి వినియోగించటం జరుగుతుందని అన్నారు.

ఉద్దానం ప్రాంతంలోని గ్రామాలలో మంచినీటి బావుల త్రవ్వకం, తదితర కార్యక్రమాలకు రు. 72 వేలను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు.

జీవిత భీమాసంస్థ ఋణ సహాయంతో అముదాలవలస, నరసన్నపేట, పాలకొండ వీరఘట్టపల్లి, ఇచ్ఛాపురం పట్టణాలకు మంచినీటిని సరఫరాచేసే పథకాలను చేపట్టే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

వ్యవసాయ కార్మికులకు ఉపాధికల్పన, కాస్మాటీ ఋణాల మంజూరు తదితర సహాయక చర్యలను చేపట్టేందుకు రు. 25 లక్షలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయటం జరిగిందని అన్నారు. జిల్లాలోని అనేక ప్రాంతాలలో మంచినీటి కొరత ఏర్పడిందని తెలియజేశారు.

కరువు నివారణ సహాయక చర్యలు

సరఫరాల కమిషనర్ వెల్లడి

విశాఖపట్నం, ఆగస్టు 7

రాష్ట్రంలో అనావృష్టివల్ల వికట్కరి పరిస్థితి ఏర్పడినప్పటికీ అంతగా నిరాశకు లోనవలేదని నేడిక్కడ పౌర సరఫరాల కమిషనర్ శ్రీ కె. వి. లాల్ అన్నారు.

జిల్లా అధికారుల సమావేశానంతరం పత్రికలవారితో శ్రీలాల్ మాట్లాడుతూ వర్షాలు ఇప్పటికే అంగస్థపడ్డాయని, రానున్న కొద్ది రోజుల్లోనైనా వర్షాలు కురిస్తే పరిస్థితి కొంతపరకైనా మెరుగు పడవచ్చునన్నారు.

జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. అరంగుడూడుతూ జిలాలో రాబోయే తప్పు మిగతాచోట్ల నాట్లుచేయడం జరగలేదన్నారు.

విశాఖ జిల్లాకు 1100 టన్నుల ముతక బియ్యం, మరొక 18 వందల టన్నుల సన్న బియ్యం కేటాయించడం జరిగిందని, హమాలీలూ మూకెట్టులో అమ్మే ముతక బియ్యం రకం కన్నా, తక్కువ రకపు సన్న బియ్యం లభిస్తాయని తెలిపారు.

ఆంధ్రసంఘ 35వార్షికోత్సవ సభలో వార్షికసంచికను ఆవిష్కరిస్తున్న ప్రధానఅతిథి శ్రీ సుకమల్ కాంతిఘోష్

కలకత్తాఆంధ్రసంఘం 35 వ వార్షికోత్సవం

కలకత్తా, ఆగస్టు 7

"జాతి ప్రగతికి దాని సభ్యతా సంస్కృతులే మూలాధారం. సరంపరాగతమైన ఈ సభ్యతా సంస్కృతులవలనే భారతదేశంలో ఆంధ్రజాతి విశిష్ట స్థానాన్ని అలంకరించింది. ప్రతి భారతీయుడు ఆంధ్రుల సంగీత, నృత్య, నాటకాలను అమితంగా గౌరవిస్తాడు" అంటూ కలకత్తా ఆంధ్రసంఘ ముప్పది దవవ వార్షికోత్సవ సభల ప్రధాన అతిథిగా విచ్చేసిన ప్రముఖ వంగ దినపత్రిక "అనందబజార్" సంపాదకులు శ్రీ సుకమల్ కాంతి ఘోష్ అభివర్ణించారు. గత జులై 30 న స్థానిక "ఆంధ్ర హాల్"లో జరిగిన సభకు సంఘార్యక్షులు శ్రీ బుర్రా శివరామశాస్త్రి అధ్యక్షత వహించారు

శ్రీ ఘోష్ తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఉత్తర, దక్షిణ ప్రాంతాల సంస్కృతులలో అనేక సామ్యాలు వున్నాయని, వంగీయులవలె ఆంధ్రులుకూడ విశ్వార్థ త్యాగనిరతితో, చిత్తశుద్ధితో, గుడుతర కార్యక్రమాలను నిర్వహించడానికి సర్వదా సంసిద్ధులని చరిత్ర రుజువు చేసిందని కొనియాడారు.

ఈ సందర్భంలో తెలుగు, అంగ, హిందీ, బెంగాలీ వివాగాలలో ఆంధ్ర సంఘం చెలువరించిన స్వాంగ సుందరమయిన 19 వ వార్షిక సంచికను శ్రీ ఘోష్ ఆవిష్కరించారు.

సంఘ కార్యదర్శి శ్రీమెట్టా ఆంజనేయులు సభికులను స్వాగతం చెప్పారు. అనంతరం ప్రముఖ నర్తకి శ్రీమతి నీరజాపాల్ తమ బృందంతో భరతనాట్యప్రదర్శనలిచ్చి సభికుల నలరించారు. సంప్రదాయ సంబద్ధమయిన 'అలరిప్పు', 'జతిస్వరం', 'వర్ణం', 'తిల్లానా', 'పదం' సభికులను విశేషంగా అలరించాయి. శ్రీమతులు మంగళం మంగళ్యాపులా గోపాల్, శ్రీ ఎం. వీరభద్రరావు నారంగాత్ర సంగీతాలు నృత్యానికి ప్రాణం పోశాయి.

శ్రీ ఎ. కె. డి. ప్రసాద్ వందన సమర్పణతో సభ ముగిసింది.

అగస్టు 10 న ఉత్తర ఎమెన్ ప్రధాని రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 7

భారతదేశంలో అధికార పర్యటన జరిపే నిమిత్తం ఎమెన్ అరబ్ రిపబ్లిక్ (ఉత్తర ఎమెన్) ప్రధాని మొహిసిన్ అహమ్మద్ అల్‌దనీ అగస్టు 10 న ఇక్కడికిరానున్నారు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఆహ్వానంపై ఆయన ఇక్కడికివస్తున్నారు.

అల్‌దనీ ఎనిమిది 6 గురు సభ్యులుగల ప్రతినిధివర్గం రానున్నది అగస్టు 10 వరకు ఆయన ఇక్కడ వుంటారు.

సిరియా, లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడి

న్యూయార్క్, ఆగస్టు 8

ఇజ్రాయిల్ నైనికులు యిటీవల సిరియా, లెబనాన్ భూభాగాలపై ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండానే దాడులు జరిపారని నేడు టాస్ తెలిపింది.

పశ్చిమాసియా సమస్యకు సంబంధించిన ఐ. రా. స. పరిశీలకులు అందచేసిన సమాచారం ఆధారంగా టాస్ పై విషయం ప్రకటించింది.

కన్ననూర్ జిల్లాలో వ్యాను ప్రమాదం

ఇద్దరు కమ్యూనిస్టు నాయకులకు గాయాలు

కోడకోర్, ఆగస్టు 8

గత అదివారంరాత్రి కొట్టాయం పోయిన్ వద్ద ఒక వ్యాను బోల్తా పడటంతో ఇద్దరు వ్యక్తులు అక్కడి కక్కడే మరణించినట్లు నేడిక్కడకు అందిన సమాచారం తెలుపుతుంది.

ఈప్రమాదంలో కన్ననూర్‌జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి త్రేరంబలన్‌సున్నుంబు మరో కార్యకర్త శ్రీ కె కె నారాయణన్ గాయపడారు వీరిని కన్ననూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

మృతదేహాలను పోస్టుమార్టమ్ అనంతరం వారి బంధువులకు అప్పగించారు. వ్యాను డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

విద్యారంగంలో ప్రతిష్టంభన తొలగవచ్చు

గోపాలకృష్ణపిళ్లై ఆశాభావం

కొట్టాయం, ఆగస్టు 8

కేరళ ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గోపాలకృష్ణ పిళ్లై నేడిక్కడ యు ఎన్. ఐ విలేకరితో మాట్లాడుతూ ఢిల్లీలో ప్రధానితో జరపబోయే చర్చలవల్ల విద్యారంగంలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగవచ్చునన్న ఆశాభావం వ్యక్తంచేశారు.

ప్రై అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శి, నాయర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ప్రధానితో చర్చలు జరిపేందుకు రేపు ఢిల్లీ వెళ్తున్నారు.

విద్యార్థి, యువజన సమాఖ్యల విజ్ఞప్తి

అలప్పి, ఆగస్టు 7

కేరళ విద్యారంగంలో నెలకొన్న ప్రతిష్టంభన దృష్ట్యా, విద్యార్థుల నారక్షార్థం ప్రత్యామ్నాయ ఏర్పాట్లను కొనసాగించవలసిందిగా అఖిలభారత విద్యార్థి, యువజన సమాఖ్యలు కేరళ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి

2 రోజులపాటు జరిగిన రాష్ట్ర విద్యార్థి, యువజన సమాఖ్యల సమావేశం ముగిసిన అనంతరం యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ కె. రాధవంద్రన్ విలేకరులతో నేడిక్కడ మాట్లాడుతూ, ఆగస్టు 10 వ తేదీ నుండి విద్యాసంస్థల ఎదుట సామూహిక సత్యాగ్రహాలు జరపవలానికి ఏర్పాటు చేస్తున్నట్లు తెలియచేశారు.

విద్యా సంస్కరణల సాధనకు సంయుక్త కార్యక్రమాన్ని రూపొందించవలసిందిగా వివిధ విద్యార్థి, యువజనసంఘాలకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

హిమాయత్‌నగర్ హైస్కూలు విద్యార్థుల నిరాహారదీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 8

హైస్కూలు విద్యార్థులకు ఈవెనింగ్ షిఫ్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ హిమాయత్‌నగర్ హైస్కూలు విద్యార్థులు యీ రోజునుండి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.

హైస్కూలు క్లాసు విద్యార్థులకు ఉదయం షిఫ్టు కాక ఈ వెనింగ్ షిఫ్టును ఏర్పాటు చేయాలని అలాగే పెద్దవారి క్లాసు లనుకూడ ఈ వెనింగ్ షిఫ్టును మార్చాలని విద్యార్థులు డిమాండ్ చేశారు

హైస్కూలు విద్యార్థులలో ఎక్కువమంది పేదవారుస్వంతంగావనిచేసుకుంటూ స్కూలులో చదువు కొనుక్కుంటున్నారు. ఉదయం షిఫ్టువల్ల వారు పనులు చేసుకోలేక పోతున్నారు.

హైద్రాబాద్ స్టూడెంట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు నజీర్ మొహిద్దీన్, కార్యదర్శి శ్రీ జైహింద్ రెడ్డిలు విద్యార్థులను కలుసుకుని తరువాత డి. ఇ. వోను కలుసుకుని హెడ్‌మాస్టర్‌పై తగిన చర్యతీసుకుని విద్యార్థుల కోర్కెలను అమోదించాలని కోరారు.

సిటీ కాలేజీలో ఇంటర్మీడియేట్ క్లాసులు

వెంటనే 1972-73 ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించవలసిందిగా హైద్రాబాద్‌లోని ప్రభుత్వ సిటీ కాలేజీకి విద్యా శాఖ డైరెక్టర్ శ్రీ-యం. వి. రాజగోపాల్ ఆదేశించారు

గతంలో యీకాలేజీలో ఇంటర్మీడియట్ క్లాసులు నిర్వహించారు. అయితే యీ సంవత్సరం ఇంటర్మీడియట్ కోర్సులకు అప్లికేషను తీసుకోలేదు

అనేకమంది విద్యార్థులకు సీట్లు దొరకని దృష్ట్యా డైరెక్టర్ యీ ఉత్తర్వు చేశారు.

$85\frac{1}{2}$ మెట్రిక్ టన్నుల ఎరువులు స్వాధీనం

స్థానిక డీలర్‌నుండి

విజయవాడ, ఆగస్టు 7

ప్రభుత్వం నిర్ణయించిన ధర కన్నా ఎక్కువ ధరకు ఎరువులను అమ్ముతున్న ఒక స్థానిక ఎరువుల డీలర్ నుండి రెండు రోజుల క్రితం వ్యవసాయశాఖ అసిస్టెంటు డైరెక్టరు దాదాపు 85½ మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులను స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేసుకొన్న నిల్వలలో 16½ మెట్రిక్ టన్నుల ఎరువులను ఇక్కడి వ్యవసాయ శాఖ గిడంగులకు తరలించడం జరిగింది మిగతా 69 మెట్రిక్ టన్నుల ఎరువు ఆంధ్రబ్యాంకు గోదాములోనే వుంది ఆ నిల్వకు తమకు తెలియకుండా డీలరుకు విడుదల చేయరాదని బ్యాంకుకు అధికారులు తెలియచేశారు (యు యస్ ఐ)

రు. 1 లక్ష 50 వేల విలువగల దొంగ వస్తువుల స్వాధీనం

కొచ్చిన్, ఆగస్టు 7

1972 జూన్‌లో కేరళలో కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు లక్ష 50 వేల రూపాయల విలువగల దొంగ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

స్వాతంత్ర్య రజతోత్సవాలు

విజయవాడ ఇన్కమ్ తదితర సంస్థలచే

విజయవాడ, ఆగస్టు 7

గత సంవత్సరం ఆగస్టు 9 వ తేదీన జరిగిన భారత్-సోవియట్ స్నేహ సహకార ఒప్పందం వార్షికోత్సవం సందర్భంగానూ, భారతదేశ స్వాతంత్ర్య రజతోత్సవం సందర్భంగానూ విజయవాడ ఇన్కమ్‌కాలు, యితర సంస్థలు, ప్రముఖుల ఆధ్వర్యాన ఈ నెల 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఇక్కడ ప్రతిరోజూ పలు ప్రాంతాలలో సభలు, సమావేశాలు, అటల పాటల పోటీలు, వక్తృత్వపు పోటీలు జరుగుతాయి.

ఈ నెల 14 వ తేదీన విద్యా దినోత్సవం

తెరళ ట్రేడ్ యూనియన్ నాయకుల పిలుపు

తిరువనంతపురం, ఆగస్టు 8

ప్రైవేట్ కళాశాల యాజమాన్యం ప్రకటించిన నిరసిస్తూ ఈ నెల 14 వ తేదీ విద్యా దినోత్సవంగా పాటించవలసిందిగా కేరళ యు టి యు సి. అధ్యక్షులు శ్రీ ఆర్. యస్. ఉన్ని, కేరళ స్టేట్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఏ దామోదరన్‌లు సభ్య సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

విద్యాసమస్యపై ప్రైవేట్ కళాశాల యాజమాన్యం అభివృద్ధి నిరోధక వైఖరిని అవలంబిస్తున్నదని, లంచమంలో వారిని ఓడించాలని మరొక సంయుక్త ప్రకటనలో కోరారు.

విజయవాడ అగ్ని బాధితుల సహాయనిధి

మొత్తం 26970-96 వసూలు

విజయవాడ, ఆగస్టు 7

విజయవాడ అగ్నిబాధితుల సహాయనిధికి ఈరోజున వసూలైన రు. 400 లతో కలుపుకొని యింతవరకు మొత్తం రు. 26,970-96 లు వసూలైంది.

చిత్తరంజన్ ఎమ్యూజిమెంట్‌పార్కు (విజయవాడ) — రు. 400-00

ఆగస్టు 15 వ తేదీన దక్షిణ దిశాంధ్ర సంబంధించి తంతి - తపాలాశాఖ విడుదల చేయనున్న ఒక ప్రత్యేక తపాలాబిళ్ళ త్రివిధ దళాలను తెలిపే రంగుల చారలు ఈ ప్రత్యేక తపాలాబిళ్ళలో వుంటాయి.

పికెటింగ్

(1 వ పేజీ తరువాయి)

కమ్యూనిస్టు కార్యవర్గం లాగదే నిర్ణయించింది జిల్లాలోని వివిధప్రాంతాలలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన ప్రచారం ఉధృతంగా జరుగుతున్నది

ఎట్టణ కమ్యూనిస్టు సమితి సభకు శ్రీ వెల్లంకి వీరభద్రయ్య అధ్యక్షత వహించారు.

ఈ పరిమితి పిలుపులోని లోసుగులు తొలగింపుకై ప్రవేశ కమ్యూనిస్టు కార్యవర్గం రాష్ట్ర-వ్యాపితంగా తలపెట్టిన ఆందోళన కార్యక్రమంపై ఎట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు రిపోర్టు యిచ్చారు.

ఆగస్టు 15 న జరిగే ప్రదర్శన, 10, 11 తేదీలలో విజయవాడలో జరిగే పికెటింగ్ వివరాలను చర్చించి కార్యక్రమం రూపొందించింది. ఆగస్టు 15 ప్రదర్శనకు వివిధ వార్డుల నాయకులు, ప్రజా సంఘాలు 5 వేల మందిని సమీకరించాలని సమావేశం నిర్ణయించింది.

ఆగస్టు 10, 11, తేదీలలో తాలూకా ఆఫీసు ముందు ఎ. సి. టి యు సి. కార్యదర్శి శ్రీ బూనాటి సీతారామయ్య నాయకత్వాన 50 మంది నిరాహారదీక్ష హనుకొంటారు. 200 మంది కార్యకర్తలు పికెటింగ్ చేస్తారు.

ఈ పరిమితి పిలుపులోని లోసుగులు తొలగింపుకు గ్రామీణ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన జరుగుతున్న ఆందోళనకు అన్నివిధాల సహకరించాలని పట్టణ కార్మిక వర్గానికి సమావేశం పిలుపు యిచ్చింది.

ముఖ్యమంత్రికి మెమొరాండం

శ్రీ మాణిక్యరావుచే

హైదరాబాదు, ఆగస్టు 7

కొన్ని ప్రైవేటు కళాశాలలో శ్రీలీస్తున్న పరిస్థితి, ఉన్నతవిద్యకు దూరమవుతున్న పేదలని విస్తరిస్తూ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు అనుబంధ కళాశాలల టీచర్ల అసోసియేషన్ (ఆంధ్ర) ప్రధాన కార్యదర్శి శ్రీ కె. మాణిక్యరావు నిన్న ఒక మెమొరాండం సమర్పించారు.

నిన్నటోలు పి. డి. ఎస్. కాలేజి పరిస్థితి దారుణమైంచే టీచర్ల వేతనాలు డి. ఇ. ఓ. ద్వారా చెల్లించాలని, లేదాలోజీని కలెక్షాం రెంటు సర్వనాశనం చేయకముందే స్వాధీనం చేసుకోవాలని అందులో కోరారు.

నర్సాపురం పి. జి. డి. ఎస్. శ్రీలం కళాశాల కన్నాంటెంటు, అక్రమంగా, అన్యాయం అరోపణలుచేస్తూ దొంగిలించి ముగ్గురు టీచర్లను తీసుకునేవరకు దానిని గ్రాంటులు యివ్వడానికి ఉద్దేశించిన కాలేజీం జాబితాలో చేర్చకూడదని అందులో శ్రీ మాణిక్యరావు కోరారు.

విశాఖలోని ఎ. వి. ఎన్. కాలేజి మేనేజ్‌మెంటు యింతవరకూ 31 మంది టీచర్లను డ్యూటీలోకి తీసుకోలేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అయన కోరారు.

రైళ్ళలో తరగతులను రద్దుచేసే యోచన

న్యూఢిల్లీ, ఆగస్టు 8

రైళ్ళలో ఫస్టు, సెకెండ్ క్లాసులను రద్దు చేయ యోచన్నారా?

రైల్వేల మంత్రి శ్రీ పాయను నేడు లోక్‌సభలో పై విధంగా ప్రశ్నించారు.

దిన దినానికి ప్రయాణీకుల సంఖ్య బాగా పెరిగి పోతున్నది. ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించాలంటే మొదటి తరగతిని, రెండవ తరగతిని రద్దు చేయడం తప్ప, మరో మార్గం లేకపోతే ఆ సూచనను పరిశీలిస్తాం అని శ్రీ పాయ సమాధానమిచ్చారు.

బంగ్లాదేశ్‌కు రు. 166 కోట్లు సహాయం అందజేత

న్యూఢిల్లీ, ఆగస్టు 8

బంగ్లాదేశ్ సహాయార్థం బడ్జెట్‌లో కేటాయించిన రు. 200 కోట్లకుగాను రు. 166 కోట్ల సహాయాన్ని ఇప్పటికే అందచేయటం జరిగిందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ పై. వి. దాదన్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ఈ రు. 166 కోట్లను ఖర్చుచేయటం జరుగుతున్నదని, ఇప్పటికి ఎంత మొత్తం ఖర్చు చేసింది చెప్పటం కష్టమని ఆయన అన్నారు.

ఇంకా అదనంగా సహాయం చేయవలసిందిగా భారత ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్ కోరలేదని మరో ప్రశ్నకు సమాధానంగా శ్రీ దాదన్ తెలిపారు

భారత, బంగ్లాదేశ్‌ల ప్రధాన కుంగుబాటు సమస్యగా నిలిచిన సరిహద్దుల సమస్యను శాంతియుత పద్ధతులలో పరిష్కరించుకోవటం ఉభయ దేశాలకు ప్రయోజనకరమైనదే కనుక దీనిని సహకారాన్ని గుర్తించి సమీక్షిస్తూ వుండాలని శ్రీ దాదన్ తెలియజేశారు.

త్వరలో తమిళనాడు మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ

మద్రాసు, ఆగస్టు 7

వచ్చే బుధవారంనాడు ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాలు ముగిసిన అనంతరం, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ విషయాన్ని పరిశీలించగలరని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

ప్రభుత్వానికి బారువ పంచాయతీ విజ్ఞప్తి

దాయవ, ఆగస్టు 8

శ్రీకాకుళంజిల్లా దాయవ గ్రామంలో అనావృష్టివల్ల నారుమళ్ళు పూర్తిగా దెబ్బతిన్నందువల్ల వరి నారును సరఫరా చేయవలసిందిగా ప్రభుత్వానికి పంచాయతీ విజ్ఞప్తి చేసింది

ఈ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు నివారణ తక్షణమే ప్రారంభించాలని, వ్యవసాయదారులకు రుణాలు మంజూరు చేయాలని, ఎన్నులు, తదితర వస్తువులు కలుగుకొని ఉభయ దేశాలకు ప్రయోజకరంగా వుండే విధంగా సహకారాన్ని గుర్తించి సమీక్షిస్తూ వుండాలని శ్రీ దాదన్ తెలియజేశారు.

చేనేత పరిశ్రమకు వస్త్రాల కేటాయింపు

చట్టం తెచ్చే ప్రతిపాదనపై ప్రభుత్వ పరిశీలన

విజయవాడ, ఆగస్టు 8

చేనేత పరిశ్రమకు వస్త్ర ఉత్పత్తులు కేటాయించే విషయమై చట్టం తెచ్చే ప్రతిపాదనగురించి కేంద్రంపరిశీలిస్తున్నదని విదేశీ వాణిజ్య శాఖమంత్రి శ్రీ ఎస్. ఎస్. మిశ్రా తెలిపారని శ్రీ ప్రగడ కోటయ్య ఒక ప్రకటనలో వెల్లడించారు.

మిల్లులు, మరమగ్గాలు, రంగు దీటెలు ఉత్పత్తి చేయకుండా ఏరోజింపజేయనికి తాము తీసుకొనిన ఉత్తర్వులను వాటి యజమానులు భాతరు చేయలేదని మహారాష్ట్ర మొదలైన కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తెలియజేసిన కారణంగా కేంద్ర ప్రభుత్వం యీ చట్టం ప్రతిపాదనగురించి యోచిస్తున్నట్లు మంత్రి తెలిపారని శ్రీ కోటయ్య పేర్కొన్నారు.

శ్రీ మిశ్రాను రాష్ట్ర చేనేత కాంగ్రెసు తరపున ఒక ప్రతినిధివర్గం గత శనివారం ఢిల్లీలో కలుసుకొని ఆంధ్రప్రదేశ్‌లోను దేశంలోని యితర ప్రాంతాలలోని చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, యిబ్బందులు వివరించారని ఆయన తెలిపారు

చేనేత పరిశ్రమ విషయంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న సహకారం నిరాకరణ వైఖరి గురించి మంత్రి దృష్టికి తెచ్చినట్లు తెలియజేశారు.

త్యాగం రజతోత్సవాలు

విజయవాడ ఇన్కమ్ తదితర సంస్థలచే

విజయవాడ, ఆగస్టు 7

గత సంవత్సరం ఆగస్టు 9 వ తేదీన జరిగిన భారత్-సోవియట్ స్నేహ సహకార ఒప్పందం వార్షికోత్సవం సందర్భంగానూ, భారతదేశ స్వాతంత్ర్య రజతోత్సవం సందర్భంగానూ విజయవాడ ఇన్కమ్‌కాలు, యితర సంస్థలు, ప్రముఖుల ఆధ్వర్యాన ఈ నెల 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఇక్కడ ప్రతిరోజూ పలు ప్రాంతాలలో సభలు, సమావేశాలు, అటల పాటల పోటీలు, వక్తృత్వపు పోటీలు జరుగుతాయి.

ఈ నెల 14 వ తేదీన విద్యా దినోత్సవం

తెరళ ట్రేడ్ యూనియన్ నాయకుల పిలుపు

తిరువనంతపురం, ఆగస్టు 8

ప్రైవేట్ కళాశాల యాజమాన్యం ప్రకటించిన నిరసిస్తూ ఈ నెల 14 వ తేదీ విద్యా దినోత్సవంగా పాటించవలసిందిగా కేరళ యు టి యు సి. అధ్యక్షులు శ్రీ ఆర్. యస్. ఉన్ని, కేరళ స్టేట్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఏ దామోదరన్‌లు సభ్య సంస్థలకు విజ్ఞప్తి చేశారు.

విద్యాసమస్యపై ప్రైవేట్ కళాశాల యాజమాన్యం అభివృద్ధి నిరోధక వైఖరిని అవలంబిస్తున్నదని, లంచమంలో వారిని ఓడించాలని మరొక సంయుక్త ప్రకటనలో కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల శాఖ, రహదార్లు, భవనములు శాఖ

చిట్ టెండరు నోటీసు

నెం. 9-D 4-72-73 తేది 30-7-72

ఈ దిగువ పేర్కొన బడిన పనికి లండ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ సూపరింటెండింగ్ ఇంజనీరు, రహదార్లు భవనములు శాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడవారి పంపుచు వారితోపాటు తలాను నిర్దేశించబడిన మొత్తమునకు పి. డబ్ల్యు. డి. అకౌంట్ రిమిటెన్సు" ఇచ్చు పైన పేర్కొనబడిన అమా మొత్తమును అదే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారు జమచేసి దీనిలో నమోదు చేయబడిన దృఢ పత్రములు రశీదు పంపుచు ది 12-9-72 సాయంత్రము 5 గంటలలోపున చేరునట్లు పంపవలెను. టెండరు పత్రములు ది 13-9-72 నుండి పి. 18-9-72 వరకు శ్రీ సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి, రహదార్లు, భవనముల శాఖ కాకినాడ సర్కిలు కాకినాడవారి నుండి పొందవచ్చును. శ్రీ సూపరింటెండింగ్ ఇంజనీరు వారు ఏ కారణముచైనను తగిన విధముగా నిరాకరించనవసరము లేకనే, తమ ఇష్టమును బట్టి ఏ టెండరునైనను తిరస్కరించుటకు అధికారము పొందియున్నారు. ఆన్ సర్వీసులోను టెండరు పత్రముల కొరకు జమచేసిన సొమ్ము వాపసుచేయబడదు. టెండరు పత్రములు పోస్టులో పంపబడవు.

సూపరింటెండింగ్ ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి., (ఆర్. అండ్ బి.)
కాకినాడ సర్కిలు - కాకినాడ.

| వరుస నెం

అనావృష్టి : అధికధరలు

రాష్ట్ర వ్యాపితంగా పెలకొన్న భయంకర పరిస్థితి

దిక్కుతోచనిస్థితిలో పేదరైతుల, వ్యవసాయ కార్మికుల వలసలు

సత్వర సహాయ కార్యక్రమాలు చేపట్టాలని కమ్యూనిస్టు, ప్రజాసంఘాల నాయకుల డిమాండ్

విజయవాడ, ఆగస్టు 8

రాష్ట్ర వ్యాపితంగా మెట్ట ప్రాంతాలలో అనావృష్టి ఏర్పడి పైర్లు ఎండిపోతున్నాయి. దీనికితోడు - డెల్టా, మెట్ట ప్రాంతాలు అనే దానితో నిమిత్తంలేకుండా ధరలు మండిపోతున్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలు మండిపోతున్న ఈ ధరలతో కొనలేకున్నారు. కాగా మెట్ట ప్రాంతాలనుండి వలసలు ప్రారంభమైనట్టు వార్తలు వస్తున్నాయి. యీ భయంకర స్థితిలో వెంటనే సహాయ కార్యక్రమాలు చేపట్టాలని కమ్యూనిస్టుపార్టీ, తదితర ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ఒకటి రెండు వారాల్లో వర్షాలు కురవక పోతే, కడపజిల్లాలో తిరిగి తీవ్రమైన అనావృష్టి పరిస్థితులు ఏర్పడే ప్రమాదం వుంది. జిల్లాలోని అనేక గ్రామాల్లో మంచినీరు లభించక ప్రజలు అనేక యాతనలు అనుభవిస్తున్నారు. వ్యవసాయ పరిస్థితులు హీనాతిహీనంగా వుండగా, ఆహార ధాన్యాలు, తదితర ఆహార సరుకుల ధరలు విపరీతంగా పెంచి చేస్తున్నారు.

జిల్లాలో మామూలుగా కురిసే వర్షంలో పదవ వంతు వర్షం కూడా యింతవరకు కురవలేదనీ, ప్యాకసానంగా మంచినీటి సమస్య తీవ్రంగా తయారైందనీ జిల్లా కలెక్టరు శ్రీ వి. చంద్రమౌళి యిటీవల ఒక ప్రకటనలో తెలియచేశారు.

జిల్లాలోని తూర్పు ప్రాంతపు తాలూకాలైన బద్వేలు, సిద్దవటం, రాజంపేట, రాయచోటితాలూకాలలో పరిస్థితి చాల ఆందోళన కరంగా వుందనీ, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించి, అత్యవసర ప్రాతిపదికపై అవసరమైన సహాయక చర్యలు తీసుకోవలసి వుందనీ ఆయన చెప్పారు.

సకాలంలో వర్షాలు కురవనందున ఇరిగేషన్ పనుల క్రింద వ్యవసాయ పనులు జరిగినట్లే, కె సి కాలవక్రింద తగినంత నీరు లేనందున, నాట్లు చాల మందకొడిగా జరుగుతున్నాయి.

జిల్లాలో రిగ్గుల సహాయంతో ప్రస్తుతం 400 బావులు తవ్వుతున్నట్లు, యింకా 1000 బావులు తవ్వవలసివుందనీ, యిందుకు ప్రస్తుతం వున్న రిగ్గులను వినియోగించేందుకు ప్రభుత్వం అమోదించవలసి వుందనీ తెలిపారు.

జమ్మలమడుగు తాలూకాలో

కడపజిల్లా జమ్మలమడుగు తాలూకాలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సంవత్సరం జూన్ నెలలో కొంత వర్షం పడింది. తాలూకాలోని 10 గ్రామాలలో పనక్కాయ, అరిక విత్తనం చేశారు. అవి పైకి ఎండిపోతున్నాయి. ఆశించినస్థాయిలో వర్షం కూన్యం. పశువులకు మేత దొరకటం చాల కష్టంగా వుంది. బావుల్లో నీరు ఎండిపోయింది. నీటికోసం ప్రజలు చాలా కష్టపడుతున్నారు వర్షంకోసం ప్రజలు దీనంగా ఆకాశంవైపు చూస్తున్నారు.

చుక్కలంటే ధరలు

జొన్నలు 64 పేడ బస్తా రు 95/- అమ్ముతున్నారు. కందిపేరలు ఎరి దాదాపు 4 రూపాయలు వుంది. బియ్యం నేపదు. 2 00 నుంది 2.80 వరకు అమ్ముతున్నవి. ఈ రేట్లకు ప్రజలు కొనలేక చాల కష్టపడుతున్నారు. వ్యవసాయం బాగోలేదు ఎవరు లేవు చేనేత పారిశ్రామికం జీవితాలు దుర్భరంగా వున్నాయి చాలామంది కూలి, గంపెడుపిల్లలు, రంగులు, నూలు ధరలు పెరిగిపోయాయి. ఇవన్నీ వారి జీవితాలను కృంగదీస్తున్నవి. వీరి పక్షంలో ప్రభుత్వం తగుచర్య తీసికొన్న వారిన పోలేదు రైతులకు, కూలీలకు అప్పులు పుట్టటలేదు. వివరీతమైన వడ్డీలు చెల్లించలేక, అప్పులు తెచ్చుకొనలేక బాధపడు తున్నారు.

గ్రామీణ ప్రాంతాలలో మైనర్ ఇరిగేషన్ పనులు రోడ్లు పనులు ప్రారంభం చేయాలి. మైలవరం ప్రాజెక్టులోపేదలకుపనులుయివాలి. అందుకోసం పథకాలు తేయాలి. చౌకడిపో డీలర్లు చాల దారుణం తమ నష్టపు వట్టణాల్లో అమ్మి, కొంతభాగం గ్రామాలలో వంచుతున్నారు చక్కెరకోటాకూడా పట్టణాలలో స్వాహా చేస్తున్నారు. గ్రామాల్లో చాలా మంది పేదవారు 100 కి 80 మంది ఒక్కపూట మాత్రమే తిండి తింటున్నారు. ఈ స్థితి రాష్ట్రంగానే కొనసాగితే, దారి దోపిడీలు, అరాచకాలకి దారి తీసే ప్రమాదముంది. కాన ప్రభుత్వం తక్షణం తగిన చర్యలు తీసికొని తాలూకాలోని అన్ని ప్రాంతాలలో కరువు నివారణ పనులు చేపట్టవలసిందిగా కోరుతున్నాం.

రాజమండ్రి తాలూకా

తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రి తాలూకా పెద్ద ప్రాంతాలలో అనావృష్టికి గురై నాట్లుపడ్డ ఎండిపోయి పరిస్థితి తీవ్రపడినందున రైతాంగం భయాందోళనలు ఎండలు తీవ్రంగా వుండుటవల్ల ఎండిపోచున్నాయి. నారాయణపురం అనకట్టదిగువ కూడా పొలాలు ఎండిపోతున్నాయి. నాగవళ్లో నీరులేదు.

గుంటూరు జిల్లాలో

గుంటూరు జిల్లాలో వ్యవసాయ కార్మికులు, పట్టణ ప్రాంతాలలో తక్కువ జీతాలతో సతమతమవుతున్న ప్రభుత్వ ఉద్యోగులు, చేనేత కార్మికులు, తదితర పేదలు రోజురోజుకు చుక్కలంటుతున్న ధరలతో బజారులో జీవితావసర వస్తువులు కొనుక్కోలేక దిన పస్తులతో కాలక్షేపం చేస్తున్నారు.

ఈ పరిస్థితిలో అధిక ధరలను అదుపులో పెట్టి గ్రామ గ్రామాన చౌక డిపోల ద్వారా కిలో 1 కి 0-75 పైసలు చొప్పున బియ్యం అమ్మించాలి.

అధిక ధరలతో వ్యవసాయ కార్మికులు సటుంబాలు సతమతమవుతూంటే, ఈ సంవత్సరం నాట్ల తరుణంలో వర్షాలు లేక కాలవలకు నీరు సరిగా అందక మాగాణి పనులు కూడా జరగలేదు.

కొద్ది పనులు ఉన్న మెట్ట ప్రాంతాలనుంచి వలస వచ్చిన వ్యవసాయ కార్మికుల సంఖ్య అధికం కావడం పనులులేక పోటీ పెరగడంవల్ల, దూస్వాములు కూలీలమధ్య పోటీపెట్టి కూలి తక్కువ ఇవ్వటం జరిగింది.

కూలిరేట్లు స్థిరంగా కూలి నాట్లకు మొత్తం మీద రు. 1.50 పైసలుమొదలుకొద్దిప్రాంతాలలో రు. 2 00 కంటే పెరగలేదు. అలాగే పురుషులకు రు. 3.00 ఎక్కువ ప్రాంతాలలో తక్కువ ప్రాంతాలలో రు. 4.00 లు మాత్రం ఇచ్చారు. ఇకధాన్యం కూలి ఇవ్వడం అన్ని ప్రాంతాలలోను తగ్గించారు. దీంలోపాటు కూలీ పద్ధతిలో పనిచేయించుటమాని కాంట్రాక్టు పద్ధతిలో పనిసాగించడంలో, ఉన్నకొద్ది పని తంతోప తంచాలుగాపోయి మధ్యాహ్నానికి పని పూర్తి చేసి తలా 0.75 పైసలు పంచుకొన్న ఘటనలు ఎన్నో వున్నాయి, పర్యవసానంగా వ్యవసాయ కార్మికులు అప్పులు పుట్టక దినపస్తులలో చాలా దుర్భర పరిస్థితులను లోనౌతున్నారు.

ప్రభుత్వం వెంటనే పరిస్థితులుగమనించి వ్యవసాయ కార్మికులను అన్ని గ్రామాలలో కరువు పనులు కల్పించి, కరువు నివారణ కార్యక్రమాన్ని చేపట్టవలసినదిగా కోరుతున్నాం.

వ్యవసాయ కార్మికులకు విజ్ఞప్తి

ఈనాడు వ్యవసాయ కార్మికులు పనులులేక తక్కువ కూలితో, రోజురోజుకు చుక్కలంటుతున్న జీవితావసర వస్తువుల ధరలతో సతమతమవుతున్నారు. బియ్యం కిలో రు .1.30 పైసలకు పెరగటంతో పేదల అప్పులు పుట్టక దినపస్తులతో ప్రతక వలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక ముందు ముందు ఈ పరిస్థితులు ఇలానే కొనసాగితే పేదలంతా కరువు రాక్షసికి గురికాక తప్పదు పై పరిస్థితులను గమనించి అన్ని తాలూకాల కార్యకర్తలు, వ్యవసాయ కార్మికులు సంఘటితతతో దుర్భరపరిస్థితుల నిర్మూలనకు పూనుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. కనుక వెంటనే ప్రభుత్వ అధికారులకు మహజరులద్వారా, ప్రదర్శనలద్వారా కరువు పరిస్థితులను చక్కదిద్దుటకు ఉద్యమాన్ని సాగించవలసిందిగా గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ బొడ్డు కృపానందం విజ్ఞప్తి చేశారు.

ఈ క్రింది కోర్కెలను సాధించాలి

1. అధిక ధరలను అదుపులో పెట్టి, బియ్యం చౌక డిపోలద్వారా కిలో 1 కి. 0-75 పైసలకు అమ్మించాలి.

2. పనులు లేని ఈ కాలంలో గ్రామ గ్రామాన కరువు పనులు కల్పించి పేద వ్యవసాయ కార్మికులకు పనులు చూపాలి. రోజుకు రు.5.00లు కూలి అన్నిప్రాంతాలలో నిర్ణయించాలి.

3. వ్యవసాయ కార్మికులకు వ్యక్తిగా హామీపై అప్పులు యివ్వాలి.

మాచెర్ల సమితిలో

గుంటూరు జిల్లా మాచెర్ల సమితి ప్రాంతంలోని సుమారు 40 గ్రామాలలో అనావృష్టికి గురై ప్రజలు తిండిలేక నానా అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో సాగర్ జలాలు నాలుగైదు గ్రామాలకు మాత్రమే సరఫరా అవుతున్నాయి. మిగతా మెట్ట గ్రామాలన్నిటిలోను వర్షంలేక పైరులు పడలేదు. గత సంవత్సరం కూడ అనావృష్టికి గురై పంటలులేక, పశువులకు మేతలేక ప్రజలు నానా అవస్థలకు గురిఅయ్యారు. గత సంవత్సరం పంటలు లేనందున భూమిశిస్తు రెమిషన్ యిచ్చారు. ఈ ప్రాంతంలో మంచినీటి బావులు పూర్తిగా ఎండిపోయి నీటికి కటకట లాడుతున్నారు. వర్షం లేనందున అడవిలో పశుగ్రాసానికి ఉపయోగపడే మొక్కలు చిగుర్చలేదు.

ప్రభుత్వంతక్షణమేతగుచర్యలు గైకొని, ఈ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగాగుర్తించి, చౌకధాన్యపు డిపోలు పెట్టాలనీ, కరువు గ్రాంటులుయిచ్చి, రైతులచేరుణాలు, కరువు పనులు ప్రారంభించాల్సిన అవశ్యకత కలదని మాచెర్ల పంచాయతీ సమితి అధ్యక్షులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

వినుకొండ తాలూకాలో

గుంటూరుజిల్లా వినుకొండ తాలూకాలో కరువు యీసంవత్సరం కరువు తీవ్రమవుతోంది. గతసంవత్సరం కరువు నివారణకాకముందే, ఈ సంవత్సరం వానలు లేనందున, తాలూకా అంతటా యిప్పుడే చెప్పనిగాడ్పులు కొట్టుచున్నవి.

తాలూకాలో వేసిన పునాస పైరు సజ్జ, జొన్న, కొర్ర, ఆముదాలు, కంది, పెసర, నూగు, జనుము యింతవరకు మొక్క మొలవలేదు. చేతో చల్లిన విత్తనాలు మాడిపోయినవి. చెరువులకు నీరు రానందున అసలు నారేపోయలేదు. ఒకటి రెండు చెరువుల క్రింద పోసినవారు ఎండిపోయినది. బావులలో నీరు యింకి పోవుచున్నది. 20 ఎకరాల రైతుకు కూడ నయాపైసా అప్పుపుట్టడంలేదు

తాలూకాలో 100 గ్రామాలు మెట్ట ప్రాంతంలో వున్నాయి. వానలు లేనందున గాస్ట్రో ఎంటరిటిస్ వ్యాధిసోకి యిప్పటికి 4 గ్రామాలలో 12 మంది చనిపోయినారు. ఈవ్యాధి తాలూకా అంతటా వ్యాపించే ప్రమాదంవుంది. అయినప్పటికి యింతవరకు అధికారులు వ్యాధి నిరోధక మందులు వాడడంలేదు ప్రభుత్వం మందులు సరఫరా చేయుటలేదని డాక్టర్లు చెప్పుచున్నారు.

మరొకవైపు పిట్టంబంద, శెట్టిపల్లి, కాకుమంచి, గుట్టపల్లి ప్రాంతాలలో గురకవ్యాధి వల్ల గేదెలు, దున్నపోతులు కి వరకు చనిపోయాయి. పశువులహాస్పిటల్లో సరియైన మందులు లేవు ప్రాణంతోసమంగా చూచుకొనే పశువుల మరణంవల్ల రైతులు దీనస్థితిలోవున్నారు. రైతులు ఒకవైపున తమకే తిండిలేక బాధపడుతుండగా, ఎకువులు గ్రాసం యెలాగనే ఆందోళన దూడ యెదురైంది.

తాలూకాలో 1008 40 శాతంగా వున్న వ్యవసాయ కూలీల దుస్థితి చెప్పనలవి గాకుండావుంది. పని చేయుటకు పనిలేదు. నాగుకు యిచ్చే రైతుకే పంటలేనందున, అప్పు పుట్టుటలేదు. పేద రైతులు, వ్యవసాయ కార్మికులు ఒక్కపూట తిండితో గడువుతూ కష్టాళ్ళు పెట్టుకుంటున్నారు.

ఇప్పుడు మాగాణి ప్రాంతాలలోకూడా పనులు లేనందున, వ్యవసాయ కార్మికులు వలసబోక, ఎక్కడివారు అక్కడేపనులు లేక ఆపేదనతో బ్రతుకులు గడుపుతున్నారు.

వినుకొండ పట్టణం తాలూకా కేంద్రమైన మంచినీటి కొరతను ప్రభుత్వం తీర్చలేక పోతున్నది.

వినుకొండలో కరెంటు రోజుకు 8సార్లకు తక్కువ కాకుండా ఆగిపోతుంది. అందువల్ల పట్టణంలో మహిళలకు నిద్రాహారాలు లేవు, ప్రభుత్వం పంచాయతీకి నధ్రిడీ యిచ్చి యింకా యెక్కువ బావులు త్రవ్వించితే కాని నీటి సమస్య తీరదు.

పట్టణంలో పారిశుద్ధ్యం పరిగాలేక, కలరావచ్చి ఈమధ్య ఒకవ్యక్తి చనిపోయాడు.

కనుక ప్రభుత్వం వెంటనే కరువుపనులు, కడపు నివారణపనులు ప్రారంభించాలి ప్రతి గ్రామానికి ఒకచౌకధరపో, పశుగ్రాస కేంద్రం పెట్టాలి. వ్యాధినిరోధక మందులు పెద్దయెత్తున సరఫరా చెయ్యాలి. లేకపోతే ప్రజలప్రాణాలను కాపాడటంసాధ్యంకాదు,

శివప్రసాద్ ప్రకటన

గుంటూరుజిల్లా వినుకొండ తాలూకా కరువు ప్రాంతమైనా, సాగర్ అధికారులు కంచర్ల గ్రామ చెరువుకు ప్రతిసంవత్సరం యిచ్చే సాగర్ నీటి పర్మిషన్ యిప్పుడు రద్దు చేశారు. ఫలితంగా నాలుమళ్ళు ఎండిపోయి సుమారు 5000 ఎకరాలకు సంబంధించిన ఆయకట్టు రైతులు ఎంతో ఆందోళన చెందుతున్నారు.

రైతులే స్వయంగా పైపువేసుకొని దొగ్గరం కాలువద్ద అమ్మి సాగర్‌నీటిని 8పైళ్ళు కంచర్ల చెరువులోకితెచ్చి మాగాణి పండించుతున్నారు. ప్రస్తుత కరువు పరిస్థితిలో కనీసం పైపు కొరకు పర్మిషన్ యివ్వవలసిందిగా ఎన్ని విజ్ఞప్తులు చేసినా రైతుల మొర ఆలకించని ప్రభుత్వం సోషలిజం గురించి ఎన్ని కబుర్లు చెప్పినా ప్రయోజనంలేదని వినుకొండతాలూకా కమ్యూనిస్టుపమితి కార్యదర్శి శ్రీ శివప్రసాద్ ఒకప్రకటనలోవిమర్శించారు.

పిఠాపురంతాలూకా

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం తాలూకాలో వర్షాలులేక, ఏలేరుకు వరదలు రాకపోవుటచేత యిదివరకు ఊడ్చినచేలు పీటలువారి యెండిపోతున్నాయి. ఆకుమళ్ళు నీరులేక చచ్చిపోతున్నాయి. రైతులు తమ కార్యాల మెడలోని పుస్తెపూస తాకట్టుపెట్టి, వ్యవసాయ పెట్టుబడులుపెట్టారు. వారిఘోష వర్ణనాతీతంగా వుంది. తరువాత వ్యవసాయ పనులు లేక, వ్యవసాయ కార్మికులు పస్తులతో బాధలు పడుతున్నారు. దియ్యం ధర, కె. జి. 1.40, రెండవ రకం బియ్యం కె. జి. 1.38 అమ్ముతోంది. చేద్దామంటే పనులు లేవు బియ్యం ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. పరిస్థితులు చాలా భయంకరంగా వున్నాయి.

తాలూకాలోని పేదప్రజల స్థితి యింత భయంకరంగా వుంటే, స్థానిక అధికార్లు యేమీ పట్టించుకోవడంలేదు. వెంటనే ప్రభుత్వం తాలూకాలోని ప్రతీ గ్రామంలోను చౌకడిపోలు పెట్టి, ప్రజా కమిటీల పర్యవేక్షణలో పేదప్రజలకు బియ్యం కిలో కు 1.00 చొప్పున అమ్మించాలి. చౌకడిపోలకు ఆహార కార్పొరేషన్ బియ్యం సరఫరా చెయ్యాలి.

ప్రభుత్వం వెంటనే కరువుపనులు ప్రారంభించి తాలూకాలో చౌకడిపోలు పెట్టకపోతే అకలి చావులు తలెత్తించే ప్రమాదం వుంది.

మధిర తాలూకాలో

గత నాలుగు సంవత్సరాలు కరువుకు గురిఅయిన యీప్రాంతంలో ఈసంవత్సరం ఆలస్యంగా తొలకరి వర్షాలు ఒకటి రెండు పడడంతో పునాసపైర్లు పేడుకనగ, పెసర వేయడం, వరి, మిరపనార్లు పోయడం జరిగింది.

కాని నెరోజులు మంచి వర్షాలులేక, పేనినపైర్లు - నార్లు ఎండి పోతున్నాయి. ముందుగా రైతు చేతికందవలసిన "పెసర" పైరుకు "ఎల్లుగొంగర" పురుగు. ఆ తరువాత "వద్ద" పురుగూపడి, ఎండిపోగా మిగిలివున్న పైర్లను సర్వనాశనం చేశాయి. ఆరువో, తాకట్టోపెట్టి క్రిమిసంహారక మందులు తెచ్చి చల్లించినా లాభం లేకుండా పోతోంది, ఇంట్లో గింజలేదు, పొలంలో పైరులేదు. రైతుకు ఎటూ తోచనిపరిస్థితి ఏర్పడింది. ఈనాడు కూలీల పరిస్థితి మరీ దారుణంగా వుంది. పనికి పిలిచేవాడూ లేడు. గింజ కొలిచేవాడూలేడు. పస్తులు మామూలయిపోయాయి. పశువులకు మేత లేకుండా పోయింది.

తక్షణం కరువు పనులు కల్పించాలి. వర్షం కురిసిన తరవాత పనులు చెయ్యడానికి అంతవరకు బ్రతికి వుండటానికి పశువులకు "గడ్డి" అందించాలి. రైతులకు దీర్ఘకాలిక అప్పులు యిప్పించాలి.

ఒక మున్సిపాల్టీ నుండి మరో మున్సిపాల్టీకి

ఉపాధ్యాయుల బదిలీజేసే యోచనకు స్వస్తి చెప్పాలి

అమలాపురం మున్సిపల్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) జనరల్ బాడీ డిమాండ్

అమలాపురం, ఆగస్టు 7

మున్సిపల్ ఉపాధ్యాయులను ఒకమున్సిపాలిటీ నుండి మరో మున్సిపాలిటీకి, బదిలీ చేయటాన్ని నిలుపుదల చేయమని అమలాపురం మున్సిపల్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) జనరల్‌బాడీ సమావేశం డిమాండ్ చేసింది.

ఈ సమావేశం జూలై 27 వ తేదీన అమలాపురంలో శ్రీ డి. సాంబశివరావు అధ్యక్షతన జరిగింది.

ఉపాధ్యాయుల వివిధ సమస్యలపై జిల్లా ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ చిక్కం నాగేశ్వరరావు, డి. సాంబశివరావు, ఎమ్ ఎస్. గణపతిరావు, సిహెచ్. విశ్వేశ్వరరావు, కె.ఆర్ కె. శర్మ ప్రసంగించిన అనంతరం శ్రీ చిక్కం నాగేశ్వరరావు ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు.

శ్రీ కె. ఎస్. శర్మ అధ్యక్షులుగా, శ్రీ జి. రమణాలు ఉపాధ్యక్షులుగా, శ్రీ జి. వీర్రాజు ప్రధాన కార్యదర్శిగా, శ్రీ ఎం. ఎస్. గణపతిరావు కార్యదర్శిగా, పట్టణ కౌన్సిలర్లుగా శ్రీయుతులు ఇ.రత్నకుమారరావు, కె. నరసింహమూర్తి, ఎ. వి. శర్మ. ఎస్. ఎ. కరీం, కె. గణపతిరావు, జి. ఆజర్యా, ఎం. సూర్యనారాయణమూర్తి, శ్రీమతి పై. పద్మావతి దేవి, జిల్లా కౌన్సిలర్లుగా శ్రీయుతులు డి. సాంబశివరావు, పి. హెచ్. విశ్వేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఒక మున్సిపాలిటీనుండి మరొక మునిసిపాలిటికి ఉపాధ్యాయులను బదిలీ చేయాలనే ప్రభుత్వయోచనకు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తూ, అలాంటి ఆలోచనను ఉపసంహరించుకోవాలని, లిబరలైజ్ పెన్షన్ స్కీమ్‌ను అమలుజరపాలని, ఎయిడెడ్, స్పెషల్‌స్కూలు టీచర్లకు వెంటనే వేతన పునర్నిర్ణయంచేయాలనీ, రాష్ట్రంలోమూడు విశ్వవిద్యాలయాలలోను బి. ఇడి. పరీక్షకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరుతూ తీర్మానించారు.

పోలీసు వ్యాను ఆర్. టి. సి. బస్సుఢీ

యిద్దరు పోలీసుల మృతి

కలకత్తా, ఆగస్టు 7

పశ్చిమ బెంగాల్ వ్యవసాయ శాఖమంత్రి శ్రీ అబ్దుస్ సత్తార్‌కు ఎస్కార్ట్‌గా వెళుతున్న పోలీసువ్యాను, నాడియాజిల్లా చాకావద్ద నేటి ఉదయం రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ బస్సులో ఢీకొనటంతో యిద్దరు పోలీసులు మరణించారు. మరో యిద్దరు పోలీసులు గాయపడ్డారు.

అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టరు అక్కడికక్కడే మరణించాడు. ఒక పోలీసు కానిస్టేబుల్ కల్యాణి ఆస్పత్రిలో మరణించాడని మంత్రి సత్రికా విలేకరులకు తెలియజేశారు.

గాయపడిన యిద్దరు పోలీసులలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా వుందని ఆయన తెలియజేశారు.

సైకిల్ ప్రయాణీకులు: ట్రాఫిక్ కంట్రోలు

శ్రీ జాలాది రాఘవేంద్రరావు

దుర్నలాస్త్రంలో సాధారణంగాసైకిల్‌పై ఒకరికన్నా ఎక్కువమంది ప్రయాణంచేసినా, సైకిల్ లైటు లేకపోయినా పోలీసువారు సైకిల్ ప్రయాణీకులను పక్షపాతానుకూలంగా మందలించిగాని, పైర్లలోగాలి తీసివంచడంగాని, ఎదిరించి సమాధానం చెప్పిన వారిని దండించడంగాని జరుగుతున్నవిషయం అందరికీ తెలిసినదే. పోలీసువారు యీ విషయంలో ఎంతపట్టు జోక్యం చేసుకోవచ్చో పరిశీలించి చూదాం. దేశపురోభివృద్ధిలో రాజు పట్టణాం విస్తీర్ణత పెరుగుతున్నది. తదనుగుణంగా ప్రభుత్వ అధికారులు, పరిశ్రమలు, విద్యాసంస్థలు అభివృద్ధిచెంది, పట్టణాలకు దూరంగా నిర్మింపబడుచున్నవి. పట్టణవాసులు అధికారులుగాని, పరిశ్రమలకుగాని నివాసంలో చేరుకోవడానికి మధ్యతరగతివారికి, పేదప్రజానీకానికిఅందుబాటులో ఉన్నది సైకిల్ ఒక్కటే. అదీ కొనలేనివారు వారి సన్నిహితుల్లో రోటి కార్మికుల్లో ప్రతిమలాడుతుని వాని సైకిల్‌పై ప్రయాణం చేయుట తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. కొన్ని సందర్భాల్లో బస్సులు దొరక్క, సైకిల్‌పై ఒకరిద్దరు ప్రయాణం చేయవలసి వస్తోంది. ప్రతిరోజు ఎవ్వరూ వారి సైకిల్‌పై యింకొకర్ని ఎక్కించుకు వెళ్ళరుగదా? అత్యవసర సమయాల్లో తప్పని సరి అయినప్పుడు మాత్రం ఎవరైనా ఎక్కించుకు పోతారు.

పోలీసుల అటకాయింపు

అలా ఒకరికన్నా ఎక్కువ మంది సైకిల్ ప్రయాణం చేయటంవల్ల ప్రమాదం జరుగుతుందేమోనని అభిప్రాయంతో పోలీసు అటకాయింపటం జరుగుతున్నది. సైకిల్‌పై ఒకరు ప్రయాణం చేసినా, ఇద్దరు చేసినా ట్రాఫిక్ నిబంధనలు పాటించినపుడు ఏ ప్రమాదం జరుగదు. ఒక్కొక్కప్పుడు సైకిల్‌పై యిద్దరు ప్రయాణం చేయరాదనే నిబంధనను తొలగించడం సమంజసం.

సైకిల్‌కు లైటు అవశ్యకత లేదు

అదే విధంగా సైకిల్‌కు లైట్ వుండాలనే విషయం పరిశీలిద్దాం. పూర్వం పల్లెల్లోగాని, పట్టణాల్లోగాని రహదార్లు చెడుల్పుగాలేక విద్యుద్దీపాలు లేక చీకటి మయంగా వుండి దారి కనుపించేది, కనుపించనట్లు వుండేది ఆ రోజుల్లో సైకిలే రెండు చక్రాల స్వీడువాహనం. అందుటాము విద్యుద్దీపాలులేక. చీకటిగావుండే ప్రదేశాల్లో మాత్రమే హెడ్‌లైట్లు వేస్తుంటారు. కనుక అవసరం విమిత్తమే పెద్ద లైట్లు వాడటం జరుగుతూంది. తక్కువ స్పీడు వెళ్ళే సైకిల్‌కి, దెడీస్యమానంగా వెలిగే పురిదీపం విద్యుత్ కాంతిలో లైటు తప్పనిసరి అనిపించదు చీకటిలో ప్రయాణం చేయవలసి వస్తుందనుకున్నప్పుడు ముందుగా వారే జాగ్రత్తపడి లైటు ఏర్పాటు చేసుకొంటారు. సైకిల్‌లైటు కేవలం పోలీసు కేసులేకుండా చేసుకోడానికి మాత్రం ఉపయోగపడుతూందేగాని దారి కనిపించడానికి మాత్రం కాదు.

పట్టణం నుంచి దూరానవున్న పరిశ్రమలకు, ఆఫీసులకు, విద్యాసంస్థలకు వెళ్ళే అనివార్య కారణాలవల్ల ఆలస్యంగా తిరిగి యింటికి చేరవలసి వస్తుంది. ఆ సందర్భాలలో సైకిల్‌కి లైటు లేనందున సైకిల్ నడిపించుకుంటూ కాళ్ళీడ్చుకుంటూ యింటికి చేరవలసిందేనా? ఆఫీసుల్లో పనిచేసే ఉద్యోగస్తులకు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు తరచుగా యిలాంటి అనివార్య సందర్భాలు వస్తూంటవి.

సైకిల్‌సామాన్య, పేదప్రజల వాహనం. దారీ దాని దీనాంతో ఆ వాహనాన్నే సరియైన కండిషన్‌లో పెట్టుకోలేనిస్థితిలో వున్నవారిపై లైటులేదనో, ఇద్దరెక్కినారనో పోలీసులు కేసులు బనాయించినందువల్ల పైసలు కట్టలేక బాధపడుతుంటారు. సైకిల్ పేద ప్రజల వాహనమని, ప్రముఖ మున్సిపాలిటీలు లైసెన్సులనుకూడా రద్దుచేసినవి. కనుక కాలమాన పరిస్థితులను అనుగుణంగా పోలీసునిబంధనలనుసడిలించుట నడం చాలా అవసరం.

రేడియో

గురువారం ఆగస్టు 10

శక 1894 క్రోధి సం. 19

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

ఉదయం: 5-55 వందేమాతరం, భక్తి రంజని; 6-02 ఆం. వా; 6-04 భక్తిరంజని; 6-40 సూక్తిముక్తావళి; 6-45 పాలంవనులు; 6-55 ప్రబోధ గేయాలు; 7-02 ఆం. వా; 7-04 కార్యక్రమ విశేషాలు; 7-05 తె. వా; 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు); 7-30 సంస్కృతపరిచయము; 7-45 వార్తావ్యాఖ్య; 7-55 వాద్య సంగీతం; 8-00 హిం. వా; 8-10 ఆం. వా; 8-20 నాదస్వరం; 8-00 హిం. వా; 9-02 ఆం. వా; 9-04 సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 మార్యమిక పాఠశాలకు; 12-05 తె. నవ్యవతి; 12-30 తె. వా; 12-40 కార్మికుల కార్యక్రమం; 1-10 వనిడీ పంటలు; 1-20 చిత్రతరంగిణి; 1-30 నాదస్వరం; 1-59 వాతావరణ సూచన; 2-00 ఆం. వా; 2-10 చిత్రతరంగిణి; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 హై. వలె; 5-35 స్థానిక ప్రకటనలు; 6-00 ఆం. వా; 6-05 ప్రాం. వా; 6-15 గ్రామలక్ష్మి; 6-25 వ్యవసాయదారులకు; 6-30 నవరస ఉద్యోగుల కార్యక్రమము; 6-45 చిత్రతరంగిణి; 6-55 కబుర్లు; 7-02 ఆం. వా; 7-04 కార్యక్రమ విశేషాలు; 7-05 తె. వా; 7-15 పంటసీమలు; 7-45 యువవరత; 8-00 పురవేదిక; 8-15 రేడియో న్యూస్‌రీల్; 8-30 లలిత సంగీతం; 8-35 ఈరోజుపార్లమెంటులో; 8-45 హిం. వా; 9-00 ఆం. వా; 9-15 లలితసంగీతం; 9-30 నేటి మన గ్రామాలు; 10-15 తె. నవ్యవతి; 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం: 6-00 వందేమాతరం; 6-02 ఆం. వా; 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ; 6-10 భక్తిరంజని; 6-40 సూక్తిముక్తావళి; 6-45 వాద్యగోష్ఠి; 6-55 పాడి పంట; 7-02 ఆం. వా; 7-04 కార్యక్రమ వివరణ; 7-05 తె.వా; 7-15 సంగీత శిక్షణ; 7-30 సంస్కృత పరిచయం; 7-45 లలిత సంగీతం; 8-00 హిం. వా; 8-10 ఆం. వా; 8-20 వి. వలె; 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 11-45 మార్యమిక పాఠశాలకు; 12-05 వాద్య సంగీతం; 12-20 హిం. వా. 12-30 తె. వా; 12-40 కార్మికుల కార్యక్రమం; 1-10 చిత్రసీమ; 1-30 గానసుధ; 1-59 వాతావరణ సూచన; 2-00 ఆం. వా; 2-10 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 నిలార్; 5-55 ప్రసార విశేషాలు; 6-00 ఆం. వా; 6-05 ప్రాం. వా; 6-15 ఉ. వా; 6-25 వ్యవసాయదారులకు; 6-30 గ్రామలక్ష్మి; 7-00 అనగ-అనగ- కథానిక; 7-05 తె. వా; 7-15 ఇల్లూ-వాకిలి; 7-30 మీరు కోరిన పాటలు; 8-00 ప్రవంగం; 8-15 లలిత సంగీతం; 8-30 ప్రవంగం; 8-45 జానపద గేయాలు; 8-45 హిం. వా; (కడప మాత్రమే); 9-00 ఆం. వా; 9-15 లయవిన్యాసం; 9-30 వి. వలె; 10-15 వీణ; 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం: 6-30 వందేమాతరం; 6-40 ఈశ్వర అల్లా తేరేనాం; 7-00 హిం. వా; 7-02 కార్యక్రమావళి; 7-05 లలిత సంగీతం; 7-20 ప్రవంగం; 7-30 ఏల్మిగానే; 7-50 విశ్వవిద్యాలయ విద్యార్థులకు; 8-10 చిత్రసీమ; 8-20 పాశ్చాత్య సం

విశాలాంధ్ర
1972 ఆగస్టు 9 బుధవారం

గుత్త పెట్టుబడిదారుల జాతి విద్రోహ వైఖరి

పారిశ్రామికోత్పత్తిని అధిక తరం చేసేందుకు తాము కృషి చేస్తుండగా ప్రభుత్వం అవలంభిస్తున్న ఆంక్షలు నిర్బంధాలే దానికి ఆటంకంగా వుంటున్నట్లు బడా పరిశ్రమాధిపతులు పదే పదే ఫిర్యాదులు చేయడం పరిపాటి.

తమకు సంపూర్ణ స్వేచ్ఛ నిస్తే ఉత్పత్తి పెరిగి పారిశ్రామిక రంగంలోని యిబ్బందులు వాటంతటవే పరిష్కారం అయిపోతాయనీ గుత్త పెట్టుబడిదారు, వారి బాకాలు పెట్టే రొద కూడా రోజూ వినపడుతోంది.

జాతి ప్రయోజనాల దృష్ట్యా అధికోత్పత్తి సాధించేందుకు ప్రోత్సాహక చర్యలు తీసుకొని ప్రభుత్వం తమకు సహాయపడాలని కూడా యీ వర్గాలు గోలపెడుతుంటాయి. వాణిజ్య మండలులు, ఉత్పత్తిదార్ల సంఘాలు ఏటేటా జరిగే సమావేశాలలో యీ అంశంపై సుదీర్ఘమైన తీర్మానాలు చేస్తుంటాయి.

కాగా జాతి ప్రయోజనాలు అంటూ కాకిగోల చేసే గుత్త పెట్టుబడిదార్లు, బడా పారిశ్రామికవేత్తలు ప్రభుత్వం యిచ్చే అవకాశాలను తమ లాభాలు పెరిగితే తప్ప వినియోగించుకోరని, లేనిపక్షంలో ఆ అవకాశాన్ని వినియోగించకుండా జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రవర్తించటానికి సంకోచించరన్న సత్యం యీ క్రింది ఉదాహరణబట్టి తెలుస్తుంది.

పారిశ్రామిక రంగంలో ఏర్పడిన క్లిష్టపరిస్థితి దృష్ట్యా, ఎన్నిక చేయబడ్డ 54 పరిశ్రమలలో ఉత్పత్తిని రెటింపు చేసేందుకు అనుమతించాలని కేంద్ర ప్రభుత్వం యీ సంవత్సరం మొదట్లో నిర్ణయించింది

ఇలా ఎన్నిక చేయబడిన పరిశ్రమలలో 60 శాతం బడా పరిశ్రమాధిపతుల స్వాధీనంలోనే వుంది. ఈ అవకాశాన్ని వినియోగించుకొనే పరిశ్రమాధిపతులకు యిబ్బంది కలిగించే ప్రశ్నలు, విచారణ లేకుండానే ఉత్పత్తిని రెటింపు చేసేందుకనుమతి యిచ్చే "ఉదార" వైఖరిని కేంద్ర పరిశ్రమాభివృద్ధి శాఖ ప్రదర్శించింది.

ప్రభుత్వ ఆంక్షల గురించి ఎప్పుడూ నెత్తీనోరూ బాదుకొనే బడా పరిశ్రమాధిపతులు యీ 'సదవకాశాన్ని' జారవిడుచుకోరని ప్రభుత్వం సహజంగానే పెద్ద ఆశలు పెట్టుకొంది.

కాగా యీ ఆరు నెలలో యీ అవకాశాన్ని వినియోగించుకొనేందుకు అనుమతిని కోరుతూ చాలా కొద్ది మందే బడా పరిశ్రమాధిపతులు దరఖాస్తు పెట్టుకొన్నట్టు ప్రభుత్వ వర్గాలే యిప్పుడు అంగీకరిస్తున్న దాన్నిబట్టి యీ పేరాసలు అడియాసలైనట్టు తెలుస్తున్నది

ఈ విధానం క్రింద అనుమతి కోరుతూ దరఖాస్తులు పెట్టుకోవడానికి చివరి గడువు జూన్ 30 నాటికి కేవలం 161 మాత్రమే వచ్చినట్టు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.

ఈ విచిత్ర పరిస్థితికి కారణాలపై జూలై 25వ తేదీ ఎకనామిక్ టైమ్స్ పత్రిక ఒక వార్త ప్రచురించింది.

ప్రభుత్వం ప్రకటించిన కొత్త విధానం ప్రకారం అధిగం చేయవలసిన ఉత్పత్తి ఏదో అది యిప్పటికే అక్రమంగా జరుగుతూనే వుంది ఆచరణలో జరుగుతున్న యీ అక్రమ ఉత్పత్తికి యిప్పుడు అనుమతి తీసుకోవడమంటే యింత కాలం ఎక్సైజ్ డ్యూటీలు ఎగ్గొట్టి గడిస్తున్న లాభాలను వదులుకోవలసివుంటుంది కాబట్టే బడా పరిశ్రమాధిపతులు ప్రభుత్వం సడలించిన విధానంపట్ల ఉత్సాహం ప్రదర్శించడంలేదు.

ఈ విషయం గుత్త పెట్టుబడిదారుకు వ్యతిరేకులైన రాజకీయ పక్షాలో, "పిడివాద సిద్ధాంత దృక్పథానికి బందీ"లైన అతివాద ఆర్థిక వేత్తలో, పత్రికలో చెబుతున్నది కాదు.

సాక్షాత్తూ దాల్మియా, జైన వాణి యైన ఎకనామిక్ టైమ్స్ పత్రిక కథనం. ప్రయోజకరమైన విప్లవకర, 'విద్రోహ' భావాలకు లోనై యీ విషయం వెల్లడించినట్లు ఎవరూ యీ పత్రికను నిందించలేరు

అనుమతి లేకుండా సాగే యీ అక్రమ ఉత్పత్తి పెరుగుతున్న గుప్తధనం నిల్వలకు ముఖ్య కారణాలలో ఒకటన్నది బహిరంగ రహస్యం.

తమ సంకుచిత స్వార్థ లాభ కాంక్షకు, ప్రయోజనాలకు ప్రతిబంధకమని భావించే జాతి విద్రోహానికి స్వస్తి పాల్పడేందుకు గుత్త పెట్టుబడిదారు నెనుదీయరనే వాస్తవాన్ని - రుజువు కావాలనుకొన్న వారికి - యీ తాజా అనుభవం మరోసారి నిర్దిష్టంగా నిరూపిస్తుంది.

'జాయింట్ సెక్టార్' మొదలైన నినాదాలతో గుత్త పెట్టుబడిదారను బుజ్జగింప చూస్తున్న అధికార పక్షం యికనైనా గుణపాఠం నేర్చుకొని యీ దోపిడీ వర్గాలకు రాయితీలు కట్టబెట్టే ధోరణి మార్చుకొంటుందా?

ప్రదర్శనలు జయప్రదం చేయండి

కృష్ణాజిల్లా విద్యార్థి నాయకుని ప్రకటన

విజయవాడ, ఆగస్టు 7

డూ కమతాల గరిష్ట పరిమితి బిల్లులోని లొసుగులు తొలగించాలని కోరుతూ కృష్ణా జిల్లా కమ్యూనిస్టు సమితి తలపెట్టిన పికెటింగు ప్రదర్శనలను జయప్రదం చేయవలసినదిగా విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలకు కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ కాట్రగడ్డ వెంకటనారాయణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు ఆగస్టు 10 వ తేదీన విజయవాడ తాలూకా ఆఫీసు ఎదుట జరుగు పికెటింగులోను 16వ తేదీన జరుగు ప్రదర్శనలోను విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో సమీకృతం కావాలని అయన కోరారు.

భారత - సోవియట్

ఒప్పంద ప్రథమ వార్షికోత్సవం

1971 ఆగస్టు 9 వ తేదీన ఢిల్లీలో సోవియట్ - భారత్ శాంతి, మైత్రీ సహకార ఒప్పందంపై సంతకాలు జరిగినప్పుడు దానిని ప్రజలు ఎంత సంతోషంతో స్వీకరించారో నేను ప్రత్యక్షంగా గమనించాను సోవియట్ ప్రజలు కూడా ఈ ఒప్పందాన్ని ఎంతగానో హర్షించారు. ఇకొక చరిత్రాత్మక సత్రంగా ప్రపంచం వర్ణించింది

ఈ ఒప్పందం అచూంతం ఎక్కడనుంచో హఠాత్తుగా పడలేదు అంతర్జాతీయ జీవనంలో సంభవించే ఘటనల్లో యిదొకటి. ఇటువంటి ఘటనలు దశాబ్దాలకాలంలో పరిపక్వం చెందుతూ వుంటాయి. ఉభయ దేశాలమధ్య నున్న యావత్తు సంబంధాల అభివృద్ధి పర్యవసానమే యిది.

స్నేహానికి మూలం!

మన ఉభయదేశ ప్రజలమధ్య స్నేహానికి మూలం ప్రపంచ ప్రజాసోషలిస్టుదేశ వ్యవస్థాపకులైన వి.ఐ. లెనిన్ అన్న విషయం సోవియట్, భారత సంబంధాల చరిత్రను ఎంతో ముఖ్యమైనది.

జాతీయ విముక్తి ఉద్యమాలకు సాధ్యమైనంత ఎక్కువ మద్దతు యివ్వాలన్న విధానాన్ని రూపొందించింది లెనిన్ 1916లోనే, అంటే అక్టోబర్ సోషలిస్టు మహా విప్లవానికి ఒక సంవత్సరం ముందుగా లెనిన్ యిలా పేర్కొన్నారు "మనం ప్రభుత్వాన్ని ఎర్పరిచినప్పుడు భారతీయులతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పడానికి, వారితో కలసి మెలసి వుండటానికి అన్ని ప్రయత్నాలు చేద్దాం .....ఇది మన బాధ్యత. పైగా మనకు లాభదాయకం కూడా ... నిష్కపటమైన సాంస్కృతిక సహకారం అందించడానికి మనం ప్రయత్నిద్దాం ... యంత్రాలను ఉపయోగించడం ఎలాగో తెలియజేయడానికి, శ్రమశక్తిని తగ్గించడానికి, ప్రజాస్వామ్యం, సోషలిజాన్ని స్థాపించడానికి మనం వారికి సహాయం చేద్దాం'

భారత - సోవియట్ యూనియన్ల మధ్య సహకార సంబంధాల స్థాపన, భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించుకున్న అనంతరం యిటువంటి ప్రగతి పథంలో వలసవాదులు కలుగజేసిన అడ్డంకులను తర్వాతనే సాధ్యమైంది. ఇది ఉభయ దేశాల మధ్య బహుముఖంగా సంబంధాలు అభివృద్ధి చెందడానికి తోడ్పడింది సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 24 వ మహాసభకు సమర్పించిన తన నివేదికలో లియోనిడ్ బ్రెజ్నేవ్ పేర్కొన్నట్టుగా అంతర్జాతీయ వ్యవహారాల్లో భారతదేశ ప్రభుత్వం అనుసరిస్తున్న శాంతియుత, స్వతంత్ర వైఖరి ఉభయ దేశాల ప్రజలను గాఢంగా పెనవేయకపోయిన సంప్రదాయక స్నేహభావం- యివన్నీ సోవియట్-భారత సహకారం మరింత పటిష్టమయ్యేవిధంగా తోడ్పడ్డాయి. ఈ పరిణామాలకు ఒక హేతుబద్ధమైన పర్యవసానమే సోవియట్ - భారత ఒప్పందం. అంతకుముందు సాధించిన వారి దృష్ట్యా ఈ ఒప్పందం సోవియట్ - భారత సంబంధాలను ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్ళింది.

ఒప్పందం కుదిరిన సంవత్సరంలో సంభవించిన సంఘటనలు, ప్రస్తుత ప్రపంచంలోని రెండు పెద్ద రాజ్యాల మధ్య నున్న అంతర్జాతీయ ఒప్పందానికి ఒక చట్టబద్ధమైన ప్రాతిపదిక కలుగజేశాయి ఇది ఉభయదేశాల మధ్యనున్న సన్నిహిత సంబంధాలు మరింత అభివృద్ధి చెంది పటిష్టం కావడానికి గట్టి పునాది, ఏర్పాటు చేయడమేగాక, ఆసియాలో, యావత్తు ప్రపంచంలో శాంతి స్థాపనకు ఒక శక్తివంతమైన పరిణామంగా రూపొందించింది.

భారత ఉపఖండంలో సంభవించిన పరిణామాలపై ఈ ఒప్పందం ఎంతగానో ప్రసరించింది. 1971 డిసెంబరులో తలెత్తిన సైనిక సంఘర్షణను అంతమొందించడంలో దీని పాత్ర ఎంతైనా వుంది. కాలం ఎక్కువలోనూ, క్లిష్ట సమయాల్లోనూ యీ ఒప్పందం నిలదొక్కుకుందని చెప్పడానికి మనకు ఎన్నో అధారాలు వున్నాయి. సోవియట్ - భారత ఒప్పందానికి, సద్భావమే కారణం. సోవియట్ యూనియన్ - భారత్ దేశాల ప్రజల శాంతివాంఛను యిది ప్రతిబింబింపజేసింది.

ఒప్పందం కుదిరిన సంవత్సరంలో సంభవించిన పరిణామాలు అన్ని రంగాలలోను భారత - సోవియట్ సహకారంమరింతని స్వీకరించుటట్లు, స్నేహం మరింత పటిష్టమయ్యేటట్లు దోహదం చేశాయి

గత సంవత్సరంలో మనదేశ నాయకులు ఉభయ దేశాల్లోనూ పర్యటించారు.

భారతదేశ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సోవియట్ పర్యటన సోవియట్ యూనియన్ అధ్యక్షులు బ్రెజ్నేవ్ పర్యటన విజయవంతమయ్యాయి.

ఒప్పందంలోని నిబంధనలకు అనుగుణంగా, ఉభయ దేశ ప్రయోజనాలకు సంబంధించిన ముఖ్య సమస్యలపై భారత, సోవియట్ దేశాల ప్రతినిధులు సంప్రదింపులు జరిపారు.

సోవియట్ యూనియన్ భారతదేశాలమధ్య ఏర్పడిన దౌత్యసంబంధాల 25 వ వార్షికోత్సవాన్ని ఉభయ దేశాల ప్రజలు పెద్దఎత్తున జరిపారు ఆర్థిక శాస్త్రీయ సాంకేతిక, సాంస్కృతిక సహకారాలు అంతకంతకూ విస్తృతమవుతున్న పరిస్థితులలోనూ పరస్పర అవగాహన, మైత్రీ బంధాల వాతావరణంలోను ఈ వార్షికోత్సవం జరుపబడింది

సోవియట్, భారత ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక సంబంధాలు అభివృద్ధికి దోహదంచేసే ముఖ్య సంఘటనలు ఎన్నో గత సంవత్సరం సంభవించాయి.

అంతరిక్ష పరిశోధన, శాంతియుత ప్రయోజనాల కోసం అణుశక్తిని ఉపయోగించే విధానం, ఉభయ దేశాలలోని పారిశ్రామిక వాణిజ్యమధ్య ఉత్పత్తి సహకారాలలో సహా ఆర్థిక, సాంకేతిక రంగాలలో పరస్పర సహకారం విషయంలో నూతన విధానాలు ప్రవేశపెట్టడానికి చర్యలు చేపట్టబడాయి ఆర్థిక, శాస్త్రీయ సాంకేతిక సహకారాలపై ఉభయదేశ ప్రభుత్వాలమధ్య ఒక కమీషన్ ఏర్పడ్డాలని నిర్ణయించింది.

మన ఉభయదేశాలమధ్య వాణిజ్యం విజయవంతంగా అభివృద్ధి చెందుతూంది.

ఈ సంవత్సరానికి సోవియట్ - భారత వాణిజ్యం టర్నోవర్ లక్ష్యం రు. 500 కోట్లుగా నిర్ణయించబడింది. 1960-61 సంవత్సరంలో ఉభయ దేశాల మధ్య వాణిజ్య టర్నోవర్ రు 1.5 కోట్లు మాత్రమే.

ఈ వ్యాసం ప్రచురింపబడే సమయానికి భారతదేశ ప్రజలు ఆనందోత్సాహాలతో 25 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుతూవుంటారు. మేము - సోవియట్ ప్రజలం - కూడా యీ ఉత్సవాలు జరుపుతూ వుంటాం ఒకరి ఉత్సవాని మరొకరు జరపడం మన ఉభయ దేశ ప్రజలకు అనాదిగా ఒక సాంప్రదాయం

భారతదేశ 25 వ స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని పొరుగునున్న దేశ ప్రజలగానూ, స్నేహభావాన్ని పురస్కరించుకునీ మాత్రమే మేము జరుపుతోము ఈ సంబరంలో మేము భాగస్వాములమనే భావం కలుగుతుంది. ఎంతో వెనుకబడి దారుణంగా దోపిడీకి గురైన వలస ప్రాంతమైన భారతదేశం 25 సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధిచెంది ఒక స్వతంత్ర వర్ధమాన దేశంగా రూపొందింది ప్రపంచ భవితవ్యాన్ని, తీర్చిదిద్దడంలో భారతదేశం ఎంతో పెద్ద పాత్ర వహిస్తోంది స్వతంత్ర భారతావని సాధిస్తున్న విజయాలలో మా ప్రియ కృషి భాగమైవున్నందుకు సోవియట్ ప్రజలైన మేము గర్విస్తాం

శాంతి, స్నేహ, సహకార, ప్రగతి భావాలను పంచుకుంటూ, ఉభయ దేశప్రజలు భారత - సోవియట్ మైత్రిని మరింత పటిష్టవంతం చేస్తారు సోవియట్. భారత ఒప్పందం ఇందులో ఎంతో ముఖ్యమైనది

ఎన్. ఎం. పెగోవ్

[భారతదేశంలోని సోవియట్ రాయబారి]

భారత-సోవియట్ మైత్రీసహకార ఒప్పందంపై 1971 ఆగస్టులో సంతకాలు చేస్తున్న ఉభయదేశాల విదేశాంగమంత్రులు గ్రోమికో స్వరణ్ సింగ్‌లు పెగోవ్‌నుకూడా యీచిత్రంలో చూడవచ్చు.

నాగమునికి వివిధసంఘాల నాయకుల జోహార్లు

కడపలో పెద్ద ఊరేగింపు; సంతాపసభ

కడప, ఆగస్టు 7

ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిస్ట్రడ్) కార్యదర్శి శ్రీ కె. నాగముని సంతాపసభ జులై 29 న వివిధ ఉపాధ్యాయ సంఘాల సంయుక్తాధ్వర్యాన జరిగిన సందర్భంగాఅయనకు అనేకసంఘాల నాయకులుజోహార్లర్పించారు.

సభకు ముందుగా కడప ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యాలయంనుండి నాగముని చిత్రపటాన్ని జీపుపై వుంచి పెద్ద ఊరేగింపు జరిపారు. 500 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ఎన్. జి. వోలు

శ్రీ నాగముని

పాల్గొన్న యీ ఊరేగింపుకు అగ్రభాగాన రాష్ట్ర జె. సి ఇ కన్వీనర్ శ్రీ ఐ. బి. రామకృష్ణారావు, ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీ వై. పురుషోత్తం, శ్రీ విజయరామరాజు నడిచారు.

శ్రీరామకృష్ణా జూనియర్ కాలేజి ఆడిటోరియంలో జరిగిన సంతాపసభకు శ్రీ వై. పురుషోత్తం అధ్యక్షత వహించారు. ప్రదేశ్ ఎన్ జి ఓ అధ్యక్షులు శ్రీ వై. బి. రామకృష్ణారావు సభను ప్రారంభించారు ఉపాధ్యాయవాణి సంపాదకులు శ్రీ కొడాలి ఆదిశేషయ్య సంతాప సందేశాలను చదివారు. శ్రీ ఐ. బి. రామకృష్ణారావు ఉన్యాసిస్తూ శ్రీ నాగముని మరణం ఉపాధ్యాయ ఉద్యమానికేగాక ప్రజాస్వామిక ఉద్యమానికి కూడా తీరని నష్టమని, ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు ప్రదేశ్ యన్ జి ఓ సంఘం పక్షాన పదివేల రూపాయలు నాగమునిస్మారకనిధి, కుటుంబనిధికి విరాళం ప్రకటించి యిచ్చారు నిధిసేకరణలో తన సంఘం సహకరించగలదని అన్నారు

ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీచిక్కంనాగేశ్వరరావు కార్యదర్శి శ్రీ వి. సుబ్బయ్య, జిల్లా పంచాయతీరాజ్ ఎంప్లాయీస్ యూనియన్ పక్షాన శ్రీ జి. సుబ్బారెడ్డి. జిల్లా ఎన్. జి ఓ సంఘంపక్షాన శ్రీకర్రా రామమూర్తి, ఆం. ప్ర ఉ॥ ఫెడరేషన్ పక్షాన శ్రీ డి. ఎల్లారెడ్డి ఆంధ్రప్రదేశ్ టీచర్స్‌యూనియన్‌పక్షాన ఎస్ ఎ సలాంఖాన్, జిల్లాకమ్యూనిస్టుసమితి పక్షాన శ్రీ జె. వెంకటాచారెడ్డి, కాలేజీ అధ్యాపక సంఘం పక్షాన యన్. రామప్ప నాయుడు జిల్లా నాల్వవ తరగతి ఉద్యోగుల సంఘం పక్షాన శ్రీ చెంద్రాయుడు, హైస్కూలు హెడ్మాష్టర్లు శ్రీ కె. నరసింహారావు, ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ టీచర్సు యూనియన్ పక్షాన శ్రీయస్ వీరభద్రయ్య, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ కొండయ్య, జిల్లా టీచర్సు గిల్డు పక్షాన డి కొండారెడ్డి, జిల్లా హెడ్మాష్టర్లు అసోసియేషన్ పక్షాన శ్రీయం. సి. ఆంజనేయులు. పట్టణ ఇండో-సోవియట్ మిత్రమండలి పక్షాన శ్రీ వై. సి వి. రెడ్డి, జిల్లా, ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ పక్షాన శ్రీ ఎస్. సుబ్బరాయుడు. శ్రీ యం రాదాకృష్ణ, వి వెంకటకృష్ణయ్య, శ్రీ యం. పార్థసారథి (పట్టణ ఫెడరేషన్), శ్రీ వి. రాదాకృష్ణరాజు (జిల్లా గ్రంథాలయ సంస్థ సంఘం) తదితరులు శ్రీ నాగమునికి జోహార్లర్పించారు.

శ్రీ విజయరామరాజు వసంగిస్తూ ఉపాధ్యాయ ఉద్యమాన్ని పటిష్టంగా నిర్మించడమొక్కటే శ్రీ నాగమునికి నిజమైన శ్రద్ధాంజలి కాగలదన్నారు.

స్మారక నిధికి రు. 3600 వాగ్దానాలు

శ్రీ నాగముని స్మారక నిధి, కుటుంబ నిధికి రూ. 25 వేలు వసూలు చేయాలని ప్రదేశ్ ఫెడరేషన్ కార్యవర్గం నిర్ణయించిందని, ఇందుకై విరాళాలు ప్రకటించాలని జ్ఞప్తి చేయగా రూ. 3600 వాగ్దానాలు వచ్చాయి సంతాప తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం సభ ముగిసింది

రు25వేలతో స్మారకనిధి

ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజి) నిర్ణయం

కడప, ఆగస్టు, 6

పాతిక సంవత్సరాలుగా ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించుటకై ఆరోగ్యాన్ని సైతం ధారపు చెయ్యక తుది పుడియం వరకు అందుకై శ్రమించిన నాగముని గారి స్మారకనిధి, కుటుంబ నిధికై 25 వేల రూపాయలు వసూలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజి) కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

కడప రామకృష్ణ జూనియర్ కాలేజి ఆడిటోరియంలో జులై 29 న జరిగిన ఈ కౌన్సిల్ సమావేశానికి శ్రీ వై. పురుషోత్తం అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ విజయరామరాజు కౌన్సిల్ నుండి ఫెడరేషన్ చేపట్టిన కార్యక్రమాలను సాధించిన విజయాలు భవిష్యత్ కర్తవ్యాలపై రిపోర్టు నిచ్చారు ప్రదేశ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శ్రీ చిక్కం నాగేశ్వరరావు, కార్యదర్శి శ్రీ వి. వి. సుబ్బయ్య, కార్యవర్గ సభ్యులైన శ్రీ వి. కృష్ణమూర్తి, పి. కామ్యూల్ రాధాకృష్ణయ్య, జిల్ సాల్, దేశపెళ్ళి. టి. రామకృష్ణయ్య, కె. వెంకటరమణయ్య జిల్లా నివేదికలు సమర్పించారు. చిత్తూరు, అనంతపురం జిల్లాల నుండి వచ్చిన నూతన కార్యకర్తలను కౌన్సిల్‌కు పరిచయం చేయడం జరిగింది.

ఎయిడెడ్ మరియు స్పెషల్ స్కూల్ టీచర్లకు 1958 నుండి జరగవలసిన రివేలిఫికేషన్ కార్యక్రమాన్ని చురుగ్గాసాగించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

జూలై 29 వ తేదీన ప్రదేశ్ ఫెడరేషన్, ఎ పి. టి. యుల సంయుక్త ఆధ్వర్యాన హైదరాబాదులోనెక్లేస్ పీరియట్ ముందు ధర్నా జరిగినతరువాతకూడా సమస్యలపరిష్కారం కానపుడు ఎలాంటి త్యాగాలకు సిద్ధపడాలని కౌన్సిల్ పేలాది ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేస్తూ తీర్మానాన్ని ఆమోదించింది.

"ఉపాధ్యాయవాణి" చందాలు, ఫెడరేషన్ నభ్యత్వంపై కేంద్రీకరించి కృషి చేయాలని, స్థానిక సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు కార్యక్రమం చేపట్టాలని కౌన్సిల్ నిర్ణయించింది.

సమావేశ ప్రారంభంలో అమరజీవి నాగమునిగారికి శ్రద్ధాంజలి ఘటించి ఆయన కుటుంబానికి సంతాపాన్ని తెలియజేయడం జరిగింది

రైళ్ళలో సాయుధ పోలీసుల నియామకం:

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ వెల్లడి

విజయవాడ, ఆగస్టు 7

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. వి. నారాయణరావు కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల పోలీసు సూపరింటెండెంట్లను నేడిక్కడ కలుసుకొని రైళ్ళలో దొంగతనాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించారు

ఇటీవల బందరు-పెడన మధ్య, అనకాపల్లి-విశాఖపట్నం, ఏర్పేడు-రేణిగుంట్లల మధ్య రైళ్ళలో ప్రయాణం చేసే వారిని దొంగలు బెదిరించి, వారి నుండి ధనాన్ని అపహరించారు. ఆ దొంగలు యింతవరకు పట్టుబడలేదు.

భవిష్యత్తులో యిలాంటి ఘటనలు జరుగకుండా నిరోధించే నిమిత్తం రైళ్ళలో సాయుధ పోలీసులను నియమించాలని నిర్ణయించినట్లు శ్రీ నారాయణరావు తెలియజేశారు.

విజయవాడ వర్తక గుమాస్తాల విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 8

విజయవాడ పట్టణంలో షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు చట్టం సక్రమంగా అమలు జరుపబడటంలేదనీ, అందుకు లేబరు ఇన్‌స్పెక్టర్లు చూత్రమే బాధ్యత వహించాల్సి వుంటుందనీ, అందువల్ల వారు తమ విధులు సక్రమంగా నిర్వర్తించేట్లు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, కార్మికశాఖను కోరుతూ విజయవాడలోని వర్తకగుమాస్తాలు తీర్మానించారు.

విజయవాడలోని వర్తక గుమస్తాలు స్థానిక షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన సమావేశమైనపై తీర్మానం చేశారు.

కనీసం షాపులు తెరచుటేళలు, మూయవేళలు కూడా అమలు జరుగుటలేదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ విషయమై ప్రభుత్వానికి సమగ్ర వివరాలతో పత్రం యివ్వాలని నిర్ణయించారు.

షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టంలో గ్రాట్యుటీ చెల్లింపును సంబంధించిన సెక్షన్ 40 లోని కొంతభాగం చెల్లనేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పునివ్వడం కారణంగా, రాష్ట్రప్రభుత్వం ఈ నిబంధనను స్వల్ప మార్పులతో ఉద్యోగుల హక్కులను భంగకరంకాని విధంగా పునరుద్ధరించాలని ఈ సమావేశం కోరింది.

గ్రాట్యుటీ చెల్లింపును నిర్బంధం చేస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని ఎట్టి మినహాయింపులు లేకుండా అన్ని తరగతుల ఉద్యోగులకు వర్తింపజేయ వలసిందిగా ఈ సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

గ్రామస్తుల చాకచక్యం

డూన్సీ, ఆగస్టు 7

డూన్సీ జిల్లా మోర్ గ్రామ ప్రజల చాకచక్యం, ధైర్య సాహసాలు ఫలితంగా పేద బడ్డ బందిపోటు దొంగ లాల్‌రాం హత మయ్యాడు. లాల్‌రాం సహచరులు యిద్దరు బందిపోటుదొంగలు పారిపోయారు.

బందిపోటు దొంగల ముఠా డబ్బును వసూలు చేసుకొనే నిమిత్తం మోర్ గ్రామానికి వచ్చింది. శ్రీ జగదీశ్‌రాం అనే గ్రామస్తుడు, గ్రామస్తుల నుండి డబ్బును వసూలు చేసుకొని వచ్చే నిమిత్తం రెండు గంటల పాటు వేచివుండవలసిందిగా బందిపోటు దొంగలను కోరాడు. తరువాత అయన సమీపానగలపోలీసుస్టేషనుకు వెళ్ళి తనవిషయాన్ని తెలియజేశాడు. పోలీసులు వచ్చి గ్రామానికి సమీపాన గల అడవిలో దాగున్నారు.

శ్రీ జగదీశ్‌రాం గ్రామంలోకి వచ్చి డబ్బును తీసుకొనేనిమిత్తం తనవెంట అడవిలోకి రావలసిందిగా బందిపోటు దొంగలను కోరాడు బందిపోటుదొంగలు అడవిలో ప్రవేశించగానే పోలీసులు వారిపై కాల్పులు జరిపారు.

కాల్పులలో లాల్‌రాం మరణించాడు అయన సహచరులను యిద్దరిని పోలీసులు అరెస్టు చేశారు.

విజయవాడ వర్తక గుమాస్తాల విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 8

విజయవాడ పట్టణంలో షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు చట్టం సక్రమంగా అమలు జరుపబడటంలేదనీ, అందుకు లేబరు ఇన్‌స్పెక్టర్లు చూత్రమే బాధ్యత వహించాల్సి వుంటుందనీ, అందువల్ల వారు తమ విధులు సక్రమంగా నిర్వర్తించేట్లు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, కార్మికశాఖను కోరుతూ విజయవాడలోని వర్తకగుమాస్తాలు తీర్మానించారు.

విజయవాడలోని వర్తక గుమస్తాలు స్థానిక షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన సమావేశమైనపై తీర్మానం చేశారు.

కనీసం షాపులు తెరచుటేళలు, మూయవేళలు కూడా అమలు జరుగుటలేదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ విషయమై ప్రభుత్వానికి సమగ్ర వివరాలతో పత్రం యివ్వాలని నిర్ణయించారు.

హరిజనుల యిళ్ళ స్థలాలుదఖలు పర్చటంలో జాప్యం

త్రిపురాంతకం గ్రామంలో

మార్కాపురం, ఆగస్టు 8

ప్రకాశంజిల్లా మార్కాపురం తాలూకా త్రిపురాంతకం గ్రామ హరిజనులను 8 ఎకరాల 33 సెంట్లు కేటాయించి గెజిటు నోటిఫికేషన్ ప్రచురించటం జరిగింది. సర్వేకూడా చేశారు.

రెండుసార్లు పట్టాదారులకు నోటీసులిచ్చి డబ్బు తీసుకొనమని కోరారు. రెండు వాయిదాలకు రైతులు వెళ్ళారు కాని నోటీసు ప్రకారం జిల్లా కోషల్ వెల్ఫేరు ఆఫీసరు మాత్రం రాలేదు.

ఈ డాగును అసరాగాతీసుకొని కొందరు ఆ స్థలంలో హరిజనులకు కాకుండా అమ్మకట్టుకొంటున్నారు

కనుక వెంటనే పట్టాదారులకు డబ్బు యిచ్చి, మొదట పుద్దేశించిన 101 కుటుంబాలకు ఆ స్థలం పంచాలని, దీనిమీగా కట్టే కట్టడాలను తొలగించాలని హరిజనులు కోరుతున్నారు. (వి. వి)

పెంచిన విద్యుత్ రేటును తగ్గించాలి

విజయరాయి పంచాయతీ విజ్ఞప్తి

ఏలూరు, ఆగస్టు 7

ఏలూరు తాలూకా విజయరాయి పంచాయతీ సమావేశం శ్రీమతిపార్వతినేనిసుబ్బమ్మ అధ్యక్షతన యిటీవల జరిగింది. విద్యుత్‌రోసు ప్రభుత్వమూ కలిసి ప్రస్తుతం హెచ్చించిన విద్యుత్ రేటును యూనిట్టుకు 12 పైసలను తగ్గించి పూర్వపు స్థితిని నెలకొల్పమని కోరుతూ ఈ సమావేశం తీర్మానం చేసింది

తాలూకా పెద్ద గ్రామాలు గత 3 సంవత్సరాలుగా వస్తూనేవుండటం వల్ల పంటకు పనికొచ్చేయిబ్బందులతో వున్నామని, కొత్త రేటు ప్రకారం చాలా పెద్ద మొత్తాలే కట్టవలసివుంటుందని, అందువల్ల మోయలేని స్థితిలో రైతాంగం లేదని ఆ తీర్మానంలో తెలిపారు.

బెంగుళూరులో బ్యాంకు దోపిడికి విఫలయత్నం

బెంగుళూరు, ఆగస్టు 7

బెంగుళూరులోని బెన్‌సన్ టౌన్‌లోగల జాతీయ బ్యాంకు బ్రాంచిని దోపిడీ చేయటానికి కన్నపు దొంగలు గత రాత్రి విఫలయత్నం చేశారని పోలీసులు

మార్కెట్ ధరలు

విజయవాడ, ఆగస్టు 8

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందచేసిన 7-8-72 నాటి బోర్డు ధరలు (క్వింటాలన్లను సంచి బస్తాలు వన్నులు మినహా).

ధాన్యం

	సంబర్లు	అమ్మకాలు
విజయవాడ	96-00	80-00

బియ్యం

విజయవాడ	150-00	120-00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	140-00	228-00
రాజమండ్రి	140-00	220-00
	పెసలు	శనగలు
విజయవాడ	165-00	145-00
రాజమండ్రి	165-00	

వేరుశనగ

	కాయలు పప్పు	నూనె
విజయవాడ		450-00
నంద్యాల		

బెల్లం

	1వ రకం	2వ రకం	3వ రకం
అనకాపల్లి			

దనియాలు

విజయవాడ	163-00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల		
కడప	185-00	178-00

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	300-00	280-00

ప్రత్తి

	పారం	లక్ష్మి
ఆదోని (ప్రత్తి)		
ఆదోని (దూది)		

చింతపండు

	1వ రకం,	2వ రకం
మదనపల్లి		

కొబ్బరికాయలు

(1000)	కొత్తవి,	పాతవి
విజయవాడ	400-00	450-00
రాజమండ్రి	300-00	360-00

బంగారం **వెండి**

విజయవాడ

సారావతి హైడల్ ప్రాజెక్టులో లోపాలు

బెంగుళూరు, ఆగస్టు 7

ఒకటవ నెంబరు సొరంగానికి మరమ్మత్తులుచేసే నిమిత్తం సారావతిలోయ జల విద్యుత్ ప్రాజెక్టులోని 8 యూనిట్లలో 5 యూనిట్లను ఆగస్టు 19 వ తేదీ నుండి పెట్టెందుకు 3 వ తేదీ వరకు మూసివేయటం జరుగుతుందని మైసూరు విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ చెన్న బసప్ప నేడిక్కడ ప్రకటించాడు.

5 యూనిట్లను మూసివేసిన కాలంలో వినియోగదారులకు కొంత ఇబ్బంది కలుగుతుందని పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన తెలిపాడు. ఈ కాలానికి మహారాష్ట్రనుండి విద్యుత్‌ను సంపాదించటానికి ఈలోగా ప్రయత్నాలు చేయగలమని అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో ఈ విషయంపై సంప్రదింపులు జరపటానికి మైసూరువిద్యుత్‌బోర్డుఅధ్యక్షులు శ్రీ హెచ్. వి. నారాయణరావు ఆగస్టు 9న బొంబాయి వెళ్తారని అన్నాడు

సారావతి లోయ జల విద్యుత్ ప్రాజెక్టులోని ప్రతి యూనిట్ 89 1 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలదు.

మరమ్మత్తుల కవసరమగు సామగ్రులు తెప్పించటం జరిగిందని, ఈ రంగంలో పైపున్యాంగల 5 సంస్థలకు మరమ్మత్తు కార్యక్రమాన్ని అప్పగించటం జరిగిందని అన్నారు.

అర్థికాభివృద్ధి దారిద్ర్యాన్ని నిర్మూలించలేదు

శ్రీ చావన్

న్యూఢిల్లీ, ఆగస్టు 7

అర్థికాభివృద్ధి దానంతట అదే దారిద్ర్యం నిరుద్యోగ సమస్యలను పరిష్కరించలేదన్న విషయం రుజువైందని కేంద్ర అర్థిక శాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు తెలియజేశారు.

భారతదేశంలో దారిద్ర్యం, నిరుద్యోగం మౌలిక సమస్యలని ఆయన అన్నారు.

ఉపాధి అన్నదే విషయాలపై సంబంధించిన నిపుణుల జోక్యానికి "దర్శకుడు"లా ఆయన మిగ్గాడుతూ ఏ విధంగా తెలియజేశారు

అధికంగా పురోగామి వారాలను సృష్టించటంలోని మౌలిక సమస్య ఇమిడివున్నదని ఆయన అన్నాడు. నానాటికి పెరుగుతున్న విద్యావంత నిరుద్యోగులను ప్రత్యేక రంగాలలో శిక్షణ పొందినవారికి శాస్త్రీయ పద్ధతులలో శిక్షణ పొందిన కార్మికులను అదుపుకి వారిగ్రామిక, సాంకేతికరంగాలలో భాధ్యతలను అప్పగించేనిమిత్తంఉద్యోగావకాశాలను పెంచవలసివుందని అన్నాడు.

గుంటూరు ఆర్. టి. సి. డిపోలో నిరాహార దీక్షలు

సింగిల్ స్టాఫ్ బస్సులు నడపటంపై డి.వి.సి. ఉత్తర్వుకు నిరసనగా

గుంటూరు, ఆగస్టు 8

సింగిల్ హాల్టు బస్సులు 60 నిముషాలలో గుంటూరునుంచి విజయవాడకు నడపాలని డి.వి.సి. అధికారి ఉత్తర్వును నిరసనగా బుధవారం ఉదయంనుంచి గుంటూరు రెండవ డిపో యూనియన్ అధ్వర్యాన రిలే నిరాహారదీక్ష ప్రారంభమయింది

ఈరోజు ప్రారంభమయిన నిరాహార దీక్షలో కండక్టర్ శ్రీ వి. యల్. నరసింహారావు, డ్రైవర్ శ్రీ యస్. కె ఎ రహీంలు పాల్గొన్నారు.

అంతకుముందు బ్రాంచి యూనియన్ కార్యదర్శి శ్రీ కె. దేవయ్య. సహాయ కార్యదర్శి శ్రీ యమ్. డి. ఇస్మాయిల్ గుంటూరు 1 గ్యారేజి కార్యదర్శి శ్రీ లింగాల వెంకటేశ్వర్లు నిరాహారదీక్షకు దారితీసిన పరిస్థితులను వివరిస్తూ ప్రసంగించారు.

షటిల్ బస్సులు గుంటూరునుంచి విజయవాడకు గతంలోమారిగా పాసింజర్ బస్సులు గంట ఇరవై నిముషాలు, లిమిటెడ్ హాల్టు బస్సులు గంట, సింగిల్ హాల్టు బస్సులు యాభై నిముషాలలోను విజయవాడకు నడపాలని జూలై 31 నుంచి ఆదేశించి అమలు జరుపుతున్నారని.

బస్సుల ప్రయాణంపై ఆగస్టు 1వ తేదీ సర్వే చేయించగా 55 నిముషాలు ఒకసారి, 59 నిముషాలు మరొకసారి పట్టింది. తిరిగి ఆగస్టు 3 న మోటారు చట్టం ప్రకారం 60 కిలోమీటర్ల వేగంతో నడుపవలసి వున్నప్పటికి బస్సును70కిలోమీటర్ల వేగంలో నడపగా 51 నిముషాలు ఒకసారి, 52 నిముషాలు మరొకసారి వచ్చింది. టెక్నోమీటరు చూపిన టైమునుకూడ త్రోసిపుచ్చి డివిజనల్ కంట్రోలర్ నిరంకుశంగా అశాస్త్రీయంగానింగిల్‌హాల్టుబస్సులు 50 నిముషాలలో నడపాలని ఆదేశించితమలు జరుపుతున్నారు.

దేవయ్య విజ్ఞప్తి

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ గుంటూరుబ్రాంచి కార్యదర్శి శ్రీ కె. దేవయ్య ప్రకటనచేస్తూ ఆగస్టు 16 వ తేదీనుంచి డి. వి. సి కార్మిక వ్యతిరేక వైఖరికి నిరసనగా గుంటూరు బ్రాంచిలోని కార్మికులందరూ ప్రత్యక్ష కార్యాచరణలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య రజతోత్సవాలకు అంతరాయం కలుగరాదని దృష్టితోనే యీ ఆందోళనను గుంటూరు బ్రాంచి యూనియన్ ఆగస్టు 16 వ తేదీన ప్రారంభించాలని నిర్ణయించిందని శ్రీ దేవయ్య తెలియచేశారు.

ప్రత్యక్ష కార్యాచరణకు దారితీసిన పరిస్థితులను శ్రీ దేవయ్య తమ ప్రకటనలో ఈ క్రింది విధం వివరించారు.

ఆర్. టి. సి. అధికార్లు గుర్తించబడిన యూనియన్ వున్నప్పటికి కొన్ని సందర్భాలలోయూనియన్ ప్రతినిధులలో చర్చించకుండానేఏకపక్షనిర్ణయాలుచేసి నిరంకుశంగా అమలు జరుపుతున్నారు, ఇందువలన పరిశ్రమలో పారిశ్రామిక అశాంతి ఏర్పడుతున్నది.

బస్సు డ్రైవర్లు పెంచి రెండు నెలలు పూర్తి అయినప్పటికీ క్రొత్తగా పెంచిన రేట్లు ననుసరించి టిక్కెట్లు సరఫరా చేయలేదు ఇందువలన కండక్టర్లకు అనేక యిబ్బందులు ఎదురవ్వటమే కాక వారి ఉద్యోగ భద్రతకు సైతం ప్రమాదం ఏర్పడుతున్నది.

మెకానికల్ కార్మికుల సమస్యల పరిష్కరించుటకు వారి పని పరిస్థితుల అజమాయిషీ చేయుటకు టెక్నికల్ ఆఫీసరయమ్. ఇ. ఓ ఉన్నప్పటికి డివిజనల్ కంట్రోలర్ అనవసరంగా జోక్యంకలిగించుకుంటున్నారు: అంతేకాక ప్రతినెలా కండక్టర్ల డ్యూటీచార్టులలో మార్పులూ కార్మికులను ప్రయాణీకులను అనేక ఇబ్బందులు పాలు చేస్తున్నారు.

యమ్. టి. డబ్ల్యు యాక్టు ననుసరించి ఉదయం 4 1/2 గంటలనుంచి రాత్రిపదిగంటలవరకే పాసింజర్‌బస్సులు తిరగవలసి వున్నది. కానిఇందుకులిన్నంగా రాత్రి 1గంట వరకుబస్సులను తిప్పిస్తూ రాత్రి 10 గంటల తర్వాత సైట్‌డ్యూటీ చేస్తున్న కండక్టర్లకు నైట్‌డ్యూటీ అలవెన్సు ఇచ్చుటలేదు.

కండక్టర్లను అవుట్ ఆఫ్ డిజిగ్నేషన్ వర్కుకు వుపయోగిస్తున్నారు. అనగా కండక్టర్లను వారివనికి వినియోగించ కుండా ఆఫీసులో ఇతర పనులకు ఉపయోగిస్తున్నారు, ఇందువలన వారికి సెలవులు దొరకని పరిస్థితి ఏర్పడింది.

1971 సంవత్సరంలో ఇవ్వాల్సిన యూనిఫారం కొందరు కార్మికులకు ఇవ్వలేదు. దీనికికారణం 1972 లో ఇవ్వాల్సిన యూనిఫారం ఇంతవరకు ఇవ్వలేదు. ఇచ్చుటకు ఎట్టి ఏర్పాటు చేయలేదు,

ఆర్. టి. సి. కార్మికుల ప్రత్యక్షకార్యాచరణకు పూర్తి బాధ్యత అధికార్లదేనని శ్రీ దేవయ్య తమ ప్రకటనలో ఉద్ఘాటించాడు.

బొంబాయిలో మాచర్ల వాసుల శవాలు

ఇంకా గుర్తించబడని స్థితి

బొంబాయి, ఆగస్టు 7

దక్షిణ బొంబాయి మెరైన్ డ్రైవ్‌లోగల అధునిక హోటర్‌గదిలో గత గురువారం నాడు కనుగొనబడిన 6 గురు మృతదేహాలను యింతవరకు గుర్తించటం జరుగలేదని పోలీసులు నేడు తెలియ జేశారు

హోటర్ రికార్డులనుబట్టి ఈ పటుంబం ఆంధ్రప్రదేశ్‌లోని మాచర్లకు చెందినదని తెలుస్తున్నది.

ఈవిషయాన్నిగురించిఆంధ్రప్రదేశ్‌పోలీసులకు తెలియజేయటం జరిగిందని, అయితే యింతవరకు సమాధానం రాలేదని పోలీసులు తెలిపారు. రెండు మూడు రోజులలో సమాధానం రాకపోయినట్లయితే పోలీసు అధికారిని మాచర్ల పంపాలని సంకల్పించినట్లు వారు తెలియజేశారు.

బీహార్ ముఖ్యమంత్రి ఆదేశం

ఆకలి చావుల వార్తలపై విచారణకు

న్యూఢిల్లీ, ఆగస్టు 7

రాష్ట్రంలో ఆకలి మరణాలు సంభవించినట్లు వచ్చిన వార్తలను పరిశీలించి 3 వారాల లోగా నివేదికను అందజేయవలసిందిగా బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కేదార్‌పాండే రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీని ఆదేశించారు.

ఆకలి మరణాలు సంభవించినట్లుగా స్థానిక ప్రభుత్వ అధికారుల నుండి తమకు ఇంతవరకూ వార్తలు అందలేదని పత్రికా ప్రకటనలో ఆయన తెలియజేశారు.

హరిజనుల ఇళ్ళ స్థలాల కొనుగోలు

కుంభకోణం

హైద్రాబాద్, ఆగస్టు 7

హరిజనులకు ఇళ్ళస్థలాలకొరకు రు. 18 లక్షల ఖర్చుతో జంటనగరాలలో కొనుగోలు చేసిన 18 హెక్టార్ల భూమి ఒప్పందంపై సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ వేణుగోపాల్ దర్యాప్తు చేస్తారు

ఈ భూమిని సంవత్సరం క్రితం కొన్నారు జంటనగరాలలోని 7 పాంత్రంలో 10 ఈ భూమిని రెండువేల ప్లాట్లుగా ఒక్కొక్క ప్లాటును వంద చదరపు గజాల చొప్పున విభజించారు వీని ధర చదరపు గజానికి రు 2-50 నుండి రు. 12 వరకు వుంది

పై విషయాన్ని ప్రకటిస్తూ సాంఘిక సంక్షేమశాఖమంత్రి శ్రీసుందిళ్లవెంకటకృష్ణారావు, దీనికి చెల్లించిన డబ్బు ఎక్కువగానే వున్నదని అంగీకరించారు. ఈ కొనుగోలు ఒప్పందంపై విచారణ అవసరమని పేర్కొన్నారు.

స్వాతంత్ర్య యోధులకు ప్రత్యేక ఏర్పాట్లు

దక్షిణ రైల్వేచే

మద్రాసు, ఆగస్టు 7

స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా అవార్డులను నీ కరించే నిమిత్తం ఢిల్లీ వెళ్ళే స్వాతంత్ర్య సమర యోధుల సౌకర్యార్థం దక్షిణ రైల్వే ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

కేరళ రాష్ట్రంనుండి వెళ్ళే స్వాతంత్ర్య సమరయోధుల నిమిత్తం మొదటి తరగతి బోగీని కేటాయించటం జరిగింది. ఈ బోగీని ఆగస్టు 9 వ తేదీన మద్రాసునుండి బయలుదేరే లింక్ ఎక్స్‌ప్రెస్‌కు తోడించటం జరుగుతుంది.

మైసూరునుండి వచ్చే స్వాతంత్ర్యసమర యోధులకు కేటాయించిన మొదటి తరగతి బోగీని ఆగస్టు 10 వ తేదీన మద్రాసునుండి బయలుదేరే గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌కు తోడించటం జరుగుతుంది.

తమిళనాడుకు చెందిన వారికి ఆగస్టు 11 న మద్రాసు నుండి బయలుదేరే లింక్ ఎక్స్‌ప్రెస్‌లో ఒక మొదటి తరగతి బోగీని, మూడవ తరగతి బోగీలో 40 సీట్లను కేటాయించటం జరిగిందని రైల్వే పత్రికా ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

హాలీవుడ్ నటుడు టామ్‌నీల్ మృతి

హాలీవుడ్, ఆగస్టు 8

హాలీవుడ్ నటుడు టామ్‌నీల్ నిన్న యిక్కడమరణించాడు. ఆయన వయస్సు 58. సంవత్సరాలు.

అలీనదేశాల మహాసభకు సన్నాహాలు పూర్తి

జార్జిటౌన్, ఆగస్టు 7

రేపు యిక్కడ ప్రారంభం కానున్న అలీన దేశాల విదేశాంగమంత్రుల సమావేశానికి సన్నాహాలు పూర్తి అయినాయి.

సమావేశంలోచర్చకూనున్నఅంశాలపై ఒక కార్యక్రమం రూపొందించేందుకు రాయబార స్థాయి సమావేశం నేడు జరిగింది. ఈ సమావేశానికి భారత్ తరపున విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్, ఈ శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

అలీన విధానం ఉద్దేశాన్ని పటిష్టవంతం చేయటం, దానిని ప్రస్తుత ప్రపంచ పరిస్థితులకు తగినట్టుగా మలచాలనే ఉద్దేశముతో భారత్ సమావేశంలో పాల్గొంటున్నది.

రాజధానినగరమైన జార్జిటౌన్‌ను బ్యానర్లు, తోరణాలతో పూర్తిగా అలంకరించారు.

చాలామంది విదేశాంగ మంత్రులు, ప్రతినిధి వర్గాలు ఇదివరకే ఇక్కడికి చేరుకున్నాయి.

పశ్చిమాసియా సమస్యపై చర్చ ప్రధానంగా జరగాలని పశ్చిమాసియాదేశాల ప్రతినిధులు ఆసక్తితో వున్నారు. ఆక్రమిత ప్రాంతాలనుండి ఇజ్రాయిల్ వైదొలగాలని లుసాకాలో జరిగిన అలీనదేశాల మహాసభ తీర్మానించిన విషయం పాఠకులకు విదితమే.

కాంబోడియాకుచెందిన ప్రత్యర్థి ప్రతినిధి వర్గాలు ప్రాతినిధ్య సమస్యపై ముమ్మరంగా ప్రచారం చేస్తున్నాయి.

కృష్ణా జిల్లాలో 17 హరిజన వాడల విద్యుదీకరణ

ఆగస్టు 15 నాటికి

విజయవాడ, ఆగస్టు 7

కృష్ణాజిల్లాలోని ప్రతిపంచాయితీ సమితిలోని ఒక గ్రామ హరిజనవాడను ఆగస్టు 15 నాటికి విద్యుదీకరించాలని జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశంలో నిర్ణయించింది.

ఈ జిల్లాలో 17 పంచాయితీ సమితులు వున్నాయి.

భూమిలేని కార్మికుల బిడారాలు సేకరించి వారికి ఇళ్ళస్థలాలు కేటాయించాలని కమిటీ నిర్ణయించింది.

బీహార్‌లో వర్షాలు

పాట్నా, ఆగస్టు 7

గత 48 గంటలలో బీహారులోని అనేక ప్రాంతాలలో వర్షాలు పడటం ప్రజలకు కొంత వూరట కలిగించింది.

తీవ్రమైన అనావృష్టివల్ల గత కొంతకాలంగా ప్రజలు ఇబ్బందులను గురవుతున్న విషయం పాఠకులకు తెలిసిందే.

అనేకజిల్లాలలో వర్షం పడిందని, అయితే తగినంతగా పరిస్థితి మెరుగుపడే అవకాశం లేదని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ చంద్రశేఖర్ చెప్పారు.

అస్సాంలో బ్రహ్మపుత్ర నీటిమట్టం పెరుగుదల

షిల్లాంగ్, ఆగస్టు 7

అస్సాంలోని గోల్‌పర జిల్లా ఫకీర్‌గంజ్, దక్షిణ సాల్‌మర వద్ద బ్రహ్మపుత్ర నీటిమట్టం పెరుగుతూ వుండటం వల్ల సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళేందుకు సిద్ధంగా వుండవలసిందిగా ప్రజలను హెచ్చరించారు.

ఉత్తర లక్ష్మీపూర్‌లో కమ్యూనికేషన్ సౌకర్యాలను పునరుద్ధరించేందుకు తీవ్రంగా అధికారులు కృషి చేస్తున్నారు.

ఉత్తరప్రదేశ్‌లో రు. 150 కోట్ల విలువగల పంటలకు నష్టం

లక్నో, ఆగస్టు 7

ఉత్తరప్రదేశ్‌లో తీవ్రమైన అనావృష్టి పరిస్థితులవల్ల రు. 150 కోట్లు విలువ గల ఖరీఫ్ పంటలకు నష్టం సంభవించినట్లు అధికార అంచనాలు తెలుపుతున్నాయి.

మీరట్, కొండల ప్రాంతపు జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాలలో పంటలకు నష్టాలు సంభవించాయి.

ఖరీఫ్ పంటలకు రక్షణ కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీలైన అన్ని చర్యలు తీసుకుంటాయని కేంద్ర ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపిన అనంతరం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది.

బీహార్‌లో నదుల నీటిమట్టం పెరుగుదల

పాట్నా, ఆగస్టు 7

బీహారులో భారీ వర్షాలు పడటంతో వివిధ నదుల నీటిమట్టాలు త్వరితంగా పెరుగుతున్నాయి.

పాల్మాన్ జిల్లాలో జపల వద్ద సోనెనది నీటిమట్టం ప్రమాద స్థాయిని అధిగమించింది. కోసి నది నీటిమట్టం కూడా త్వరితంగా పెరుగుతూ వున్నది.

సేంగ్ వద్ద భాగ్మతి నది నీటిమట్టం ప్రమాద స్థాయి కంటే 10 సెంటీమీటర్లు ఎక్కువగా వుంది.

గంగానది నీటిమట్టం కూడా రేపు ఉదయానికి పెరుగుతుందని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది.

రోడ్ల నిర్మాణానికి బృహత్ కార్యక్రమం

మైసూరు ప్రభుత్వంచే

బెంగుళూరు, ఆగస్టు 8

స్వాతంత్ర్య రజతోత్సవాలను పురస్కరించుకొని 14000 కిలో మీటర్ల పొడవుగల రోడ్లను నిర్మించటానికి సంబంధించిన బృహత్ కార్యక్రమాన్ని మైసూరు ప్రభుత్వం ఆగస్టు 12 నుండి చేపట్టనున్నది.

ఈ కార్యక్రమం ప్రకారం ప్రతి తాలూకాలో గ్రామీణ ప్రాంతాలలో 80 కిలో మీటర్ల పొడవున రోడ్లను నిర్మించటం జరుగుతుంది.

రాష్ట్ర పబ్లిక్ వర్కు మంత్రి శ్రీ చెన్నబసప్ప నేడిక్కడ పై విషయాన్ని తెలియజేశారు.

బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల సమ్మె

బొంబాయి, ఆగస్టు 7

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్‌లోని ఇంజనీరింగ్, విద్యుత్ సరఫరా శాఖలకు చెందిన 7500 మంది కార్మికులు, వేతనాలను పెంచాలని, 8 1/3 శాతం బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేటి సాయంత్రం 5-30 గంటల నుండి నిరవధిక సమ్మెను ప్రారంభించారు.

మునిసిపల్ కార్పొరేషన్‌క్రింద గలఅన్ని సర్వీసులను అత్యవసర సర్వీసులుగా మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ కార్మికులు సమ్మెను ప్రారంభించారు.

వాయవ్యసరిహద్దు రాష్ట్రంలో జూదాలపై నిషేధం

న్యూఢిల్లీ, ఆగస్టు 7

పాకిస్తాన్‌లోని వాయవ్య సరిహద్దు రాష్ట్రంలోజూదాలను నిషేధిస్తూఆర్డినెన్సును ఆరి చేసినట్లు కరాచీ నుండి వెలువడే "డాన్" పత్రిక తెలియ జేసింది.

"అమెరికా ప్రజలకు అప్రతిష్ఠ తెస్తున్నావ్"

పిషర్‌కు అమెరికన్ల లేఖలు

న్యూయార్క్, ఆగస్టు 8

"అమెరికా ప్రజలకి సువ్వు అప్రతిష్ట తెచ్చిపెడుతున్నావ్"... రెస్‌జపిస్ ప్రపంచ చదరంగం పోటీలో సోవియట్ ఆటగాడిపట్ల అమెరికా ఆటగాడు బాబీ ఫిషర్ ప్రవర్తన చూసిన వారు వ్రాసిన ఇహిరంగ లేఖల్లో పై మాటలున్నాయి. ఓడుపతిచెందింది. వెంట నే వైద్యం చేయించాలి. అని కూడా వారు వ్రాశారు వాటిపై ఫిషర్ హావభావాలగురించి వైఫ్ పత్రికలో అయనమిత్రుడు సహచరుడయిన డ్రాడ్ డారాక్ యిలా వ్రాశాడు.

"తన పెద్ద నోయను పెద్దగా తెరిచి హుషారైన హిప్పీ (జాలీలో ఖడ్గమృగంలాగా కనిపించేజంతువు) లాగా అయన గొల్లునవ్వాడు. మిగతా ఉత్తరాల్లో అతన్ని మాంత్రికుడనీ, పిరికివాడనీ, సర్వవాదనీ, మహా మేధావి యనీ, గొప్పవాడనీ, దేవుడనీ రాశారు. కొన్ని ఉత్తరాలు చూశాక ఫిషర్ ముఖం కందిగడ్డయిపోయింది.

"దాబీ చెత్తపుస్తకాలుకాదు" అని తన వ్యాసానికి డారాక్ శీర్షిక పెట్టాడు. ఆటలో గెలిచిన, ఓడిపోయినవారే తన వద్దకు రావలసిందిగా అధ్యక్షులు నిక్సన్ పంపిన ఆహ్వానం చూసి ఫిరిష "తుర్రతనపు హుషారు"లో మునిగిపోయాడని ఆయన వ్రాశారు.

ఆటకు మొదటికూడా, అంతకు ముందు ఆటల్లోనూ ఫిషర్ ప్రవర్తన సోవియట్ ఆటగాడిపట్ల రీత్రంగా దెబ్బతీసిందని ఆయన అన్నాడు.

పెద్దన్నయ్య

"సన్నిహితత్వం, ఏకాంతం, విద్వేషం, ప్రేమల పవిత్రం సమ్మేళనమే ఫిషర్ స్పాస్కీల సంబంధం. స్పాస్కీ పెద్దన్నయ లాగా ప్రవర్తిస్తాడు. ఫిషర్‌లో ప్రేమార్ద్ర స్వరంతో 'రాబర్టుజోస్స్' 'నా ప్రియమైన నరహంస భక్షకుడా!, అని పిలుస్తున్నట్టుంటాడు. నిజానికి ఫిషర్ గురించి ఆలోచిస్తేనే అతని వెన్నుదాము గడకట్టేస్తుంది."

అప్పుడు - ఇప్పుడు

ఫిషర్ మటుకు ఒకప్పుడు ప్రపంచంలో కెల్లా గొప్ప ఆట గాళ్ళయిన పది మందిలో స్పాస్కీ ఒకడని చెప్పనప్పటికీ ఇప్పుడు మాత్రం నిర్లక్ష్యంగా విద్వేషంతో చూస్తూంటున్నాడు. ప్రతి ఆటా అయిపోయిన తర్వాత స్పాస్కీ ఎలా చూస్తున్నాడని నాతో నెమ్మదిగా అడుగుతాడు. వివరంగా చూస్తున్నాడన్న సమాధానం అనిస్తూనే!!

నిజమైన ఆటగాడు

కాని అసలు గేమ్‌లో ఫిషర్ కొండచిలువలాగా చుట్టివేసే ఎత్తుగడతో స్పాస్కీని చుట్టేసి ఓడించి తర్వాత ప్రేక్షకులతోపాటు స్పాస్కీకూడా ఈ విజయాన్ని హర్షిస్తూ చప్పట్లు చరిచాడు. తన చేతితో బెల్లిస్తున్న అటగాడు చప్పట్లు చరవడం చూసినపుడు ఫిషర్ కలవర పడినట్టున్నాడు. ఒకటు గు వెనక్కి వేశాడు. తల తిప్పుకుని వేదిక ప్రక్కకి వెళ్ళి పోయాడు. తిరిగి తన బోర్డుకు కాడులో వెళ్ళున్నపుడు చెప్పాడు తానెంతగా కదిలిపోయిందీ. తర్వాత పదే పదే అడిగాడు నమ్మకం లేని వాడిలాగా "స్పాస్కీ ఏంకోడాడో చూశావా? చప్పట్లు చరుస్తున్నపుడు చూశావా?" కాస్సేపాగినతర్వాత మళ్ళీ, దాబీ ఇలాగన్నాడు:

"అదే నిజమైన అటగాని తత్వం - అదే చూపిస్తుంది, అతను నిజమైన అటగాడని."

మహమ్మద్ అలీ పాక్ పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 8

ప్రపంచ హెవీవెయిట్ బాక్సింగ్ చాంపియన్ వియత్నాం యుద్ధ వ్యతిరేకి అయిన మహమ్మద్ అలీ (కాషియస్ క్లే) గురువారం నుండి 10 రోజులపాటు పాకిస్తాన్‌లో పర్యటించ నున్నాడు

పాకిస్తాన్‌లో ఆయన బాక్సింగ్‌ప్రావీణ్యం ప్రదర్శిస్తాడు

రౌడీషియస్లకు ఒలింపిక్ కార్డుల సమస్య

రౌడీషియా ఆటగాళ్ళను ఒలింపిక్ గ్రామంలో కాపలా ఇంకా ఇవ్వటం జరగలేదని మ్యూనిచ్‌లో అటల నిర్వహణ కమిటీ ప్రతినిధి నిన్న చెప్పారు

ఆ కార్డులు లభిస్తే రౌడీషియావారు పశ్చిమజర్మనీలో ఎక్కడైనా ఇతర ఎత్తులేమీ లేకుండా తిరగవచ్చును. అయితే ఒలింపిక్ పతకాల పోటీ జరిగే వేర్ నగర ప్రాంతానికి ఇప్పటికే నలుగురు రౌడీషియన్లు ఎలా వచ్చారో అయిన చెప్పలేదు. వారి గురించి పరిశోధిస్తున్నామని మాత్రం అన్నారు.

కీవ్యా బృందం

మ్యూనిచ్ ఒలింపిక్ పోటీలకు కీవ్యా బృందం వెళ్ళే విషయం పైచెంలేగిన గందరగోళం అదివారం రాత్రి ముగిసిందని నైరోబీ వార్త. ఒలింపిక్ క్రీడోత్సవాల నుండి కీవ్యాను బహిష్కరించడంలేదు.

మొదట సెషనల్ ఒలింపిక్ కమిటీఎన్నిక చేసినబృందమే మ్యూనిచ్‌వెళ్ళనున్నదని ప్రకటించారు. ఈ బృందంలో ముగ్గురుసభ్యుల్ని తొలగించాలని గతంలో సెషనల్ పార్టీ కాపిటల్ డిమాండ్ చేసినప్పుడు వివాదం వచ్చింది.

అధిక దిగుబడి వంగడాల పంపిణీ

శ్రీకాకుళంజిల్లాలో

శ్రీకాకుళం, ఆగస్టు 8

శ్రీకాకుళంజిల్లా 10 వేల మంది రైతులు ఈ ఖరీఫ్ సీజనులో అధిక దిగుబడినిచ్చే వంగడాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు, నేడిక్కడ గిరిజన అభివృద్ధిసంస్థ ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ యం. ఎస్. రావు తెలియచేశారు

ఈప్రాజెక్టు క్రింద రు. 1 కోటి 5 లక్షలు ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం వ్యయపరచడం జరుగుతుంది భూములను సాగుకు లాయకు చేయడము, నీటి పారుదల మూసార సంరక్షణ, పశ్వు పరిశ్రమ, వ్యవసాయాధార పరిశ్రమలకు వినియోగపరచడం జరిగి, దాదాపు 40 వేల కుటుంబాలకు లాభదాయక పనుతుందని ఆయన చెప్పారు.

ఈ ప్రాజెక్టును గత మే నెలలో ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

గిరిజన కార్పొరేషన్ ద్వారా గిరిజన రైతులు డబ్బాలు పొందుటకు, ఉత్పత్తి చేసే సరకుల అమ్మకం నుండి రుణాలు తీర్చుటకు అవకాశాలున్నా కల్పించబడ్డాయని తెలిపారు.

భూమి లేని గిరిజనులకు కేటాయించిన భూములను సాగుకు లాయకు చేయడం ప్రారంభమైందని, 7 వేల హెక్టార్లలో ఈ పని నాగిరంచబడుతున్నదని శ్రీరావు తెలిపారు.

ఈ రైతులకు నాగలి, విత్తనాలు, ఎరువులు ఇవ్వబడతాయని చెప్పారు

నాగావళిసాగర్ ప్రాజెక్టులో రిజెంట్ కాలిన ఇంజనీరింగ్ నిర్వాసితుల 110 మంది ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ కార్యక్రమాల్లో పని కల్పించబడింది.

పాం పరిశ్రమ ఎత్తకం క్రింద భద్రగిరి ప్రాంతంలోకొందరికి పామ్‌గేదెలు యివ్వడం జరిగింది. ఉత్పత్తి అయిన పాలు అమ్మకానికి ఏర్పాట్లు చేశారు.

గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రు. 30 లక్షలు మంజూరు జేసే అవకాశం ఉన్నదని శ్రీ రావు తెలిపారు

ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కాలపరిమితి రెండేళ్ళు ఈ స్వల్పకాలంలో గిరిజనుల జీవిత విధానాలను మెరుగుపరచడం కష్టమైన పని, కనుక దీర్ఘకాలం ఈ పథకం కొనసాగించాల్సిన అవసరం మున్నదని ఆయన తెలిపారు.

పశ్చిమబెంగాల్లో రవీంద్రుని వర్ధంతి

కలకత్తా, ఆగస్టు 7

ఈ రోజు పశ్చిమబెంగాల్ అంతటా రవీంద్రనాథఠాగూర్ 31వ, వర్ధంతి జరిగింది.

రవీంద్రభారతి యూనివర్శిటీ మ్యూజియం, ఆయన చనిపోయిన గదిని ప్రజలు దర్శించుటకు తెరిచి వుంచారు.

నిమిటోలాలో ఆయన అంత్యక్రియలు జరిగిన చోటుకు వందలాది ప్రజలువెళ్ళి పుష్పగుచ్ఛాలు వుంచారు.

మహారాష్ట్ర శాసనసభ నుంచి ప్రతిపక్షాల వాకౌట్

బొంబాయి, ఆగస్టు 7

మహారాష్ట్రలో ఆకలి చావులు సంభవించినట్లు వచ్చిన వార్తలపై వచ్చిన 3 వాయిదా తీర్మానాలను ప్రవేశపెట్టేందుకు శాసన సభ స్పీకర్ అనుమతి నిరాకరించడంతో సభనుంచి మొత్తం ప్రతిపక్షసభ్యులు వాకౌట్ చేశారు

ఈ విషయానికి సంబంధించి స్పీకర్ కోరికపై రాష్ట్ర రెవిన్యూ మంత్రి సభలో ఒక ప్రకటనచేస్తూ, యిలా ఆకలి మరణాలు కావని అన్నారు.

వాయిదా తీర్మానాలను శ్రీ ఆర్. కె. మార

3 నెలల్లో రెండులక్షలు పైగా శత్రువులవద

దక్షిణవియత్నాం విముక్తి యోధులచే

న్యూఢిల్లీ, ఆగస్టు 6

గత మూడు నెలల్లో దక్షిణ వియత్నాంలో విముక్తి దళాలు 2 లక్షల మంది పైగా శత్రువులను చంపివేశారు

అమెరికా ప్రభుత్వ 'వియత్నామీకరణ' ఎంత దివాళాకోరు విధానమో దక్షిణ వియత్నాం విముక్తి దళాల ద్వారా రుజువు పర్చారని వియత్నాం ప్రజాతంత్ర రిపబ్లిక్ దౌత్యవేత్త ట్రి న్వే హువాన్ లాంగ్ ఇక్కడి విలేకరుల సమావేశంలో ఉద్ఘాటించారు

ఈ మూడు మాసాల కాలంలో 1300 అమెరికన్ విమానాలు అందులో సగం హెలికాప్టర్లు ఒక్క దక్షిణ వియత్నాంపై నేలకూల్చివేయబడ్డాయి విముక్తి సేనలు శత్రువుల నుండి 30 వేలకు పైగా వివిధ రకాలైన ఆయుధాలను స్వాధీనపర్చుకున్నాయి. వంకలాది రాకెట్ల మందుగుండు సామాగ్రి పట్టుబడింది

800 అమెరికా సైనిక బోటులు ముంచివేయబడ్డాయి అని ఆయన చెప్పారు

అమెరికా సైన్యాల ఉపసంహరణ కీలుబొమ్మ ప్రభుత్వ బొంగరంపు తదితర 7 అంశాలను అంగీకరించడం ఒక్కటే సమస్యను పరిష్కారం. ఆ తరువాత అమెరికా యుద్ధ ఖైదీల విడుదల జరుగుతుంది అని - యన చెప్పారు.

దరిశి తాలూకాలో కలరా

శివరాంపురంలో ఒక స్త్రీ మృతి

దరిశి ఆగస్టు 8

ప్రకాశంజిల్లా, దరిశి తాలూకా శివరాంపురం, అళ్ళపాడు గ్రామప్రాంతాలలో కలరా వ్యాధి వున్నట్లు శివరాంపురం గ్రామంలో ఒక స్త్రీ మరణించినట్లు తెలియవచ్చింది

దొనకొండ ప్రాంతంలో మరికొన్ని కలరా వ్యాధి సోకినట్లు తెలుస్తున్నది

తక్షణ చర్యలు తీసుకొనకపోతే యీ వ్యాధి తాలూకాలో పునరావృతమయ్యే ప్రమాదం వుంది

(వి వి)

సర్వీసుపట్నం ఆస్పత్రిలో ఇద్దరు మృతి

ఖమ్మంజిల్లా, సర్వీసుపట్నంలోను, చిరిసు ప్రాంతాలలోను కలరా బాగా వ్యాపించినట్లు తెలియవచ్చింది

ఈ నెల 3వ తేదీన సర్వీసుపట్న ప్రభుత్వ ఆస్పత్రిలో యిద్దరు మరణించినట్లు తెలుస్తోన్నది ఆస్పత్రిలో సుమారు 10 మంది కలరా రోగులు చేరినట్లు తెలుస్తున్నది వ్యాధి నిరోధానికి తమ శాయశక్తులా కృషి చేస్తున్నట్లు ఆస్పత్రివారు తెలుపుతున్నారు

(వి. పి,

విద్యార్థులచే ఉపాధ్యాయుని హత్య

కనాచీ, ఆగస్టు 7

సిద్ధ రాష్ట్రం హైదరాబాద్‌లోని పాలిటెక్నిక్ కళాశాల ఉపాధ్యాయిడు విద్యార్థులు కొట్టి చంపారని నేడిక్కడ తెలియవచ్చింది

ఇటీవల హైదరాబాద్ మెడికల్ కాలేజీలో జరిగిన రౌడీ చర్యలను వ్యతిరేకంగా ప్రదర్శన జరుపుతున్న విద్యార్థులు నలుగురు ఉపాధ్యాయులపై దాడిచేశారు నలుగురిలో ముగ్గురు తప్పించుకొని పారిపోగా

మధ్యప్రదేశ్ హైకోర్టులో ఎన్నికల పిటిషన్లు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 7

మధ్యప్రదేశ్ హైకోర్టులో 52 ఎన్నికల పిటిషను పెండింగులో వున్నాయని నేడు రాజ్యసభలో న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్ ఆర్ గోఖలే తెలియచేశారు

శ్రీ పి. కె ఎలేలా అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా యిచ్చిన సమాధానంలో ఆయన ప్రకటించగా తెలియచేశారు ఎన్నికల పిటిషన్లపై విచారణను త్వరితంగా పూర్తిచేసేందుకు ఒక రిటైర్డ్ జడ్జీని నియమించడం జరిగిందని అన్నారు

మీరాపూర్ ఎరువుఫ్యాక్టరీ

తాతా కెమికల్స్‌కు చెందిన మీరాపూర్ ఎరువుల ఫ్యాక్టరీకి యిచ్చిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ స్వల్పంగా సవరించబడిందని నేడు రాజ్యసభలో పెట్రోలియమ్ మంత్రి శ్రీ హెచ్ ఆర్ గోఖలే తెలియచేశారు ఈ ఫ్యాక్టరీలో నైట్రోజన్ ఎరువులు మాత్రమే ఉత్పత్తి చేయబడతాయని ఆయన చెప్పారు

సభాహక్కుల తీర్మానం

రైలే మంత్రి శ్రీ టి ఎ పాయ్, బెంగుళూరునుంచి వెలువడే 'జ్వాలాముఖి' పత్రిక సంపాదకులు శ్రీ సి యస్ సత్యలప్ప కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్ గుప్తా కొన్ని మాటాలాడినట్లు తెలిసిన సభా హక్కుల తీర్మానంపై చర్య తీసుకొనకూడదని తాను విజ్ఞప్తి చేసినట్లు నేడు రాజ్యసభ అధ్యక్షులు శ్రీ జి. యస్ పాఠక్ తెలియచేశారు

బ్రిటన్ సాయం కోసం ఆదుర్దాపడని ఉగాండా

కంపాలా, ఆగస్టు 7

బ్రిటిష్ సహాయం లేకపోయినా ఉగాండా సర్దుబాటు చేసుకోగలదు ఉగాండాలో ఉన్న తమ సైనిక నిపుణులను లండన్ ఏర్పరచిన ఖాళీలను పూరించడానికి అందుకు మేము సిద్ధంగా ఉన్నాం" అని ఆయన స్పష్టంగా తెలిపారు

తమ దేశంలో వున్న దాదాపు 60 వేల మంది ఆసియా ప్రజలను ఉగాండా బహిష్కరించినట్లయితే, ఆ దేశానికి బ్రిటన్ సాయం అవసరంలేదు అని బ్రిటన్ సాయం అవసరంలేదు బ్రిటిష్ ఎత్తి కలు చేస్తున్న సూచనలను ప్రస్తావిస్తూ ఉగాండా అధ్యక్షులు పైవిధంగా అన్నారు

భారత్ మధ్యవర్తిత్వం

ఢాకా, ఆగస్టు 8

ఆసియా ప్రజలను బహిష్కరించేందుకు ఉగాండా తీసుకున్న నిర్ణయం విషయంలో బ్రిటన్ కోరినట్లయితే ఉగాండా బిటన్‌కు మధ్యవర్తిగా వ్యవహరిస్తుంది

అరేబియా దేశాల విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు ఇక్కడికి వచ్చిన భారత ప్రతినిధి వర్గ సభ్యురాలు పై విషయం తెలిపారు

అసు తీసుకున్న నిర్ణయం భారత్, పాకిస్తాన్‌లలో తమ సంబంధాలను ఎలాంటి విమర్శకు గురిచేయదని ఉగాండా విదేశాంగ మంత్రి నెడిక్కడ అన్నారు

ఇటీవల తాము భారత్ పాకిస్తాన్‌లతో సంప్రదింపులు జరిపామని తమ దైపాక్షిని ఉభయదేశాలు పూర్తిగా అవగాహన చేసుకున్నాయని అయన అన్నారు.

ప్రస్తుతం ఉగాండాలో ఉన్న ఆసియా వాసులు మొట్టమొదట భారత్, పాకిస్తాన్‌ల నుంచి వచ్చినవారే

న్యూజిలాండ్‌లో ఆసియా శరణార్థులకు పునరావాసం

అక్లాండ్ ఆగస్టు 7

ఉగాండా నుంచి వచ్చే ఆసియా శరణార్థుల్లో కొంత మందికి తమ దేశంలో పునరావాసం కల్పించ వలసిందిగా న్యూజిలాండ్ ప్రభుత్వాన్ని ఆ దేశంలోని ఎర్పాటు సమితి కోరింది

బీరుట్, ఆగస్టు 7

ఉగాండాలో రాయబార స్థాయిలో దౌత్య సంబంధాలు ఎర్పాటు చేసుకునేందుకు లిబియా సిద్ధమయింది.

ఉగాండా

అలీనదేశాలమధ్య ఐక్యత : గయానా విదేశాంగ మంత్రి ఆశాభావం

జార్జిటౌన్ ఆగస్టు 7

అలీన దేశాల మధ్య మెరుగైన ఐక్యత నాశించేందుకు తమ దేశం సర్వప్రయత్నాలు కృషి చేస్తుందని గయానా విదేశాంగ మంత్రి ఎస్ ఎస్ రాంఫాల్ నేడిక్కడ పి టి ఐ ఒక లేఖలో అన్నారు త్వరలో అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జార్జిటౌన్ (గయానా)లో జరుగనున్న విషయం పాఠకులకు తెలిసిందే.

కాబోడియా పాలస్తీనా ధ్యం, దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ సభ్యత్వం వగైరా వివాదగ్రస్త సమస్యలు సామరస్య పూర్వకంగా పరిష్కరించి బయటపడాలన్న ఆశాభావాన్ని అయన వ్యక్తంచేశారు

కాస్యాదరణబట్టి మన దృష్టిని కేంద్రీకరించి, మనలను ఐక్యపరచే సమస్యలను ప్రాధాన్యత యిచ్చినట్లయితే అలీన విధానం మరింత పటిష్ఠపడుతుందని గయానా విదేశాంగ మంత్రి అన్నారు

వియత్నాం బట్టి మీ ప్రభుత్వ విధాన పేమిటని ప్రశ్నించగా, వియత్నాం నుంచి అన్ని విదేశాల సైన్యాలను వైదొలగించాలని, తమ భవితవ్యాన్ని నిర్ణయించుటనే అధికారం వియత్నాం ప్రజలకివ్వాలని అయన సమాధానమిచ్చారు

అలీన దేశాల్లో బంగ్లాదేశ్‌ను చేర్చుటనే విషయం ప్రస్తావించగా, "తాము మొట్టమొదటగా బంగ్లాదేశ్‌ను గుర్తించామని, అంతర్జాతీయ వ్యవహారాలకు సంబంధించి తాము ఆ దేశంతో మరింత సన్నిహితంగా సహకరించాలను కొంటున్నామని అయన అన్నారు

ఏవో కొన్ని ప్రాంతాల్లో మాత్రమేగాక ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లోనూ శాంతి ఏర్పడాలని అయన అన్నారు

దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వ ప్రతినిధివర్గం రాక

అలీన దేశాల "విదేశాంగమంత్రుల సమావేశంలో పాల్గొనేందుకుగాను దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ ప్రతినిధివర్గ నాయకుడు హోంగ్ బిన్‌సన్ నేడిక్కడ చేరుకున్నారు.

సమావేశంలో పాల్గొనేందుకు తమ ప్రతినిధి వర్గానికి పూర్తి సభ్యత్వం అభిస్తుందన్న ఆశాభావాన్ని అయన వ్యక్తంచేశారు.

దక్షిణ వియత్నాం విప్లవప్రభుత్వ ప్రతినిధివర్గ నాయకుడు, మరొకనలుగురు సభ్యులు నిన్న హవానానుంచియిక్కడకు చేరుకున్నారు హ్యూదా విదేశాంగ మంత్రి, ఈ ప్రతినిధి వర్గమూ ఒకే విమానంలో వచ్చారు

ఈ ప్రతినిధివర్గానికి జార్జిటౌన్ విమానాశ్రయంలో గయానా విదేశాంగ మంత్రి స్వాగతమిచ్చారు

నేతాజీ మరణానికి సంబంధించిన డాక్యుమెంట్ల పరిశీలన ప్రారంభం

నేతాజీ ఎంక్వైరీ కమిషన్ చే

న్యూఢిల్లీ, ఆగస్టు 7

నేతాజీ మరణానికి సంబంధించిన డాక్యుమెంట్లను తన ముందుంచవలసి దిగా రక్షణ హోం, విదేశాంగ మంత్రిత్వ శాఖలను నేతాజీ ఎంక్వైరీ కమిషన్ నేడు కోరింది

హోం, విదేశాంగ మంత్రిత్వ శాఖలు కొంత గడువు కోరగా, రక్షణ మంత్రిత్వ శాఖ యిప్పటికే కొన్ని ఫైళ్ళను కమిషన్ ముందుంచింది

ఇంతవరకూ నాలుగు నెలల్లో విచారించడం జరగలేదు సి బి డి మాజీ అధినేత సర్‌ను, సర్వేను బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి సి సేన్‌ను, నేతాజీ సహచరుడు శ్రీ సిర్ దాస్‌ను సమన్లు పంపించే ఏర్పాట్లు చేయాలని కమిషన్ భావించింది వీరు వృద్ధులైనప్పట్నుంచి ఎక్కువ సహచారం లభ్యమవుతుందని వీరిని ప్రశ్నించాలనుకోవడం జరిగింది,

గండక్ ప్రాజెక్టు నిర్మాణం

మంత్రి వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 7

ఉత్తర ప్రదేశ్‌లో గండక్ ప్రాజెక్టు నిర్మాణం నాల్గవ పంచవర్ష ప్రణాళికాంతానికి పూర్తి చేయబడుతుందని, బీహార్‌లో గండక్ ప్రాజెక్టు నిర్మాణం ఏ ఎంచవర్ష ప్రణాళికాంతానికి పూర్తి చేయబడుతుందని నేడు రాజ్యసభలో డిప్యూటీఇరిగేషన్‌మంత్రి శ్రీ బైజనాథ్‌పురీ తెలియచేశారు

ఈ రెండు రాష్ట్రాలలో గండక్ ప్రాజెక్టుల నిర్మాణానికి 1971-72 సంవత్సరంలో రు 178 కోట్లు ఖర్చయ్యాయని మంత్రి అన్నారు

ఓ.యం.కె.లో విభేదాలు

మద్రాసు, ఆగస్టు 8

రాష్ట్ర పార్టీ నుంచి నిష్క్రమిస్తున్నట్లు వచ్చిన వార్తలను కొట్టివేస్తూ ఎక్కడ నాయకులు శ్రీ కె మనోహరన్ నిరాకరించినప్పటికీ అయన పై భారీ డి యం కె లో కలహాలు పరిష్కారానికి ఒక కమిటీ ఏర్పడినట్లు తెలుస్తోంది

"ఇందిరాగాంధీ బుజ్జగించే ప్రయత్నంలో" శ్రీ మనోహరన్ పై శ్రీ కరుణానిధి "ఎదురుదాడి" పూనుకుంటున్నట్లు శ్రీ మనోహరన్ సన్నిహితవర్గాలు తెలుపుతున్నాయి

కరుణానిధి ప్రధానమంత్రికి అభినందన కలియజేయడం తెలుపుతూ మనోహరన్ యిటీవల ప్రకటనలు చేశారు డి యం. కె ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్ర పన్నిన కేంద్రమంత్రులు శ్రీయుతులు మోహన్‌కుమారమంగళం సి సుబ్రహ్మణ్యం కె అర్ గణేష్‌ను సెంట్రల్ జైలులో పోయాలని శ్రీ మనోహరన్ ఒక ప్రకటన చేశారు డి యం కె ఎంపీలు వ్యాన్నిహరించడానికి ప్రయత్నాలు చేసే ప్రయత్నాలను యావత్తు తమిళనాడు తగిన సమాధానమిస్తుందని, ప్రధానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమవుతుందని చెప్పాలని అయన పరోక్ష ప్రకటన చేశారు.

ఉద్దేశ్య పూర్వకమైన రీతివాదు వైఖరిని అవలంబించి కరుణానిధికి గోపాలు త్రవ్వడానికి మనోహరన్ ప్రయత్నిస్తున్నాడా అని అనుమానం డి యం కె వర్గాలలో బయలుదేరింది ఈ ప్రకటనలను కరుణానిధి వ్యక్తికి ప్రధాని తీసుకు వచ్చి వివరణను కోరినట్లు రాజకీయ వర్గాలలో వినిపిస్తున్నది

ఈ విషయాన్ని పునస్కరించుకొని పార్లమెంటు సమావేశాలకి ముందుగా మద్రాసులో శ్రీ కరుణానిధి నాయకత్వాన డి యం కె పార్లమెంటు సభ్యుల సమావేశమయ్యారు ఈ సమావేశానికి శ్రీ మనోహరన్ హాజరుకాలేదు ఈ సమావేశంలోనే పార్లమెంటరీ గ్రూపు నాయకత్వ ఎదవి నుంచి మనోహరన్‌ను దించివేసి ఆ నాయకత్వాన్ని శ్రీ ఈ ఎరాసియన్‌కు అప్పగించడం జరిగింది శ్రీ సెజియన్ ఉప్యాంత్రి శ్రీ టి అర్ నెడుంజెళియన్ పోటీపడు

ఐదు ప్రతిపక్ష పార్టీల సమావేశానికి శ్రీ మనోహరన్ హాజరై ప్రధానిని కలుసుట చేసే ప్రతిపక్ష పార్టీల నాయకుల సంయుక్త సమావేశాలకి, బహిష్కరించాలని ప్రతిపాదన చేశారు ఈ నిర్ణయాన్ని తమిళనాడు ముఖ్యమంత్రికి డి యం. కె పార్లమెంటు సభ్యులు ఒకరు తెలియజేశారు ప్రధానితో సంప్రదించిన శ్రీ మనోహరన్ రంగం సిద్ధం చేస్తున్నాడని శ్రీ కరుణానిధి అనుమానించారు శ్రీ మనోహరన్ కాదని ప్రధాని ఏర్పాటు చేసే ప్రతిపక్షపార్టీల నాయకుల సమావేశానికి హాజరు కావలసిందిగా డి యం కె పార్లమెంటు సభ్యులు కమలనాథన్‌ను కరుణానిధి ఉత్తర్వు చేశారు

ప్రతిపక్షపార్టీల సమావేశానికి హాజరైన పరిస్థితిని, ప్రధాని ఎర్పాటు చేసిన సమావేశానికి గైడుహాజరైన పరిస్థితులను వివరించవలసిందిగా శ్రీ కరుణానిధి ఆదేశంపై శ్రీ మనోహరన్, శ్రీ నెడుంజెళియన్ సంజాయిషీ అడిగారు పార్లమెంటులోని డి యం కె ఎక్కువ నాయకులకి సంజాయిషీ నోటీసు యివ్వడం యిదే ఎదటం.

'వాణిజ్యానికి, రాజకీయాలకూ సంబంధంలేదు'

తైవాన్‌తో వాణిజ్యంపై మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 8

తైపాన్‌లో వాణిజ్యం, ఆ దేశంలో రాజకీయ సంబంధాలు పెట్టుకోవాలన్న భారత్ నిర్ణయాన్ని మార్చలేదని విదేశీ వాణిజ్య శాఖామంత్రి శ్రీ ఎల్ ఎన్ మిశ్రా నేడు లోక్‌సభలో తెలియజేశారు

వాణిజ్యమూ, రాజకీయ సంబంధాలూ వేర్వేరు విషయాలని మంత్రి ఒక సోషలిస్టు పార్టీ సభ్యుడడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు

తైవాన్‌తో వాణిజ్యంలో ప్రభుత్వానికి సంబంధంలేదని, ప్రైవేటు వ్యాపారులు మాత్రమే ఆ దేశంలో వాణిజ్య సంబంధాలు కలిగివున్నారని అయన తెలిపారు తైవాన్‌లో వాణిజ్యాన్ని వారు స్వంత బాధ్యతపైనే చేయాలని, ఆ సందర్భంలో తైవాన్‌లో వచ్చే వాణిజ్య వివాదాల విషయంలో ప్రభుత్వం కలిగించుకొని బాధ్యత వహించదని అయన అన్నారు.

1971-72 సంవత్సరంలో మొత్తం రు 1.10 లక్షలు వాణిజ్య ఉంటుంది. అందులోధారుత దేశ ప్రైవేటు వాణిజ్యం, 109 లక్షలుంటుందని అయన అన్నారు.

ఫ్రూట్సుగోర్లు బరికాలు, ఇనుము, స్టీలు పెట్రోస్కెమికల్స్ మెషినరీ ఇతర ఖనిజాలు ప్రధాన ఎగుమతులు ప్లాస్టిక్ యుద్ధపరికరాలు, అనుమతించనివి నూనెలు, నెట్లు, సుగంధద్రవ్యాలు దిగుమతి చేసుకొంటున్నట్లు మంత్రి తెలియజేశారు

ఫారోడారో బాధా వాణిజ్యాన్ని విస్తరించే అవకాశాలను ప్రస్తుత ఎగుమతిదారులో అంతగా వెయ్యవలసి కర్తవ్యమన్నారు

తైవాన్‌లో సంబంధించిన 8 మంది వాణిజ్య అధికారులు ప్రతినిధులో 7 మంది రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులని మంత్రి అన్నారు

విషాహారం తిని ముగ్గురి మృతి

అలిపీ, ఆగస్టు 7

అలిపీ జిల్లా తొనియూరు గ్రామంలో విష ఎదార్థాలు కలిసిన ఆహారం తిని ముగ్గురు మరణించినట్లు పోలీసులు నేడిక్కడ తెలియచేశారు రు ముగురూ ఒకే కుటుంబానికి చెందినవారు

పోలీసులు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు జరుపుతున్నారు

అమెరికా అమానుష కృత్యాలపై ఖండన

పారిస్, ఆగస్టు 7

అమెరికా సైనికులు తమదేశంలో జరుపుతున్న అమానుష కృత్యాలను ఖండిస్తూ ఒకయిత్నం పార్టీ సంస్థలు నేడిక్కడ ఒక ప్రకటన చేశాయి

అమెరికా దుర్మార్గపు దాడులకు వ్యతిరేకంగా పోరాడుతున్న వియత్నాం ప్రజలకు సహకారం అందచేయ వలసిందిగా ఆ ప్రకటన ప్రపంచ ప్రజలను పిలుపు నిచ్చింది

ఈశ్వర్ మరండి అంత్యక్రియలు

న్యూఢిల్లీ, ఆగస్టు 7

నేడుదయం యిక్కడ మరణించిన కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈశ్వర్ మరండి న్యూఢిల్లీలో అంత్యక్రియలు సమాధి చేశారు

అంత్యక్రియలకు హాజరైన వారిలో కేంద్ర మంత్రులు రాజబహదూర్ యస్ మిశ్రా, ఎలుపు పార్లమెంట్ సభ్యులు హాజరయ్యారు

తూర్పు బెర్లిన్‌లో ఎగిబిషన్

భారత్ స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా

బెర్లిన్, ఆగస్టు 7

ఈ రోజు తూర్పు బెర్లిన్‌లో "వాణిజ్య భారత్ స్వాతంత్ర్యం" అనే పేరుతో ఒక ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు

జర్మన్ - ఆగ్నేయాసియా సంఘం ఆధ్వర్యాన ఈ ఎగిబిషన్ ప్రారంభమైందని ఎ డి ఎన్ వార్తాసంస్థ తెలిపింది

తూర్పు బెర్లిన్‌లోని భారత్ రాయబార అధికారులు, బంగ్లా రాయబారి ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు

దేశంలో నిరుద్యోగులు

చావన్ ప్రసంగం

న్యూఢిల్లీ ఆగస్టు 7

ప్రతి పంచవర్ష ప్రణాళికలోనూ ఉద్యోగావకాశాలు పెరిగినప్పటికి దేశంలో యింకా అనేకమంది నిరుద్యోగులుగానే వున్నారని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై బి చావన్ నేడిక్కడ అన్నారు

దారిద్ర్యం, నిరుద్యోగం అనే ప్రాథమిక సమస్యలను ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్నదని అయన అన్నారు అంతర్జాతీయ కార్మిక సంస్థ సహకారంతో నిరుద్యోగంపై నిపుణుల కమిటి ఎర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ చావన్ పై విధంగా అన్నారు

నిరుద్యోగానికి అన్ని వర్గాల ప్రజలు గురయ్యారని, నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరుగుతున్నదని అయన పేర్కొన్నారు అంతర్జాతీయ కార్మిక సంస్థ సహకారంతో నిరుద్యోగంపై నిపుణుల కమిటి ఎర్పాటు చేసిన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ చావన్ పై విధంగా అన్నారు

నిరుద్యోగానికి అన్ని వర్గాల ప్రజలు గురయ్యారని, నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరుగుతున్నదని అయన పేర్కొన్నారు

గత 20 సంవత్సరాలలో దేశం అనేక రంగాలలో అభివృద్ధిని సాధించింది మరి సాధించిన ఫలితాలను చూచి మనం గర్వించవచ్చు అని అయనన్నారు

వేనేజిమెంట్లు

వెనుకంజ

శ్రీ ఆంధోని ప్రకటన

కొట్టాయం ఆగస్టు 7

ప్రైవేటు కాలేజీ మేనేజిమెంట్లు తమ ఆందోళనను తగ్గించి వెనుకంజ వేస్తున్నాయని కె సి సి కార్యదర్శి శ్రీ ఏ కె. ఆంధోని నేడిక్కడ ఎతికల వారితో అన్నారు

సెలెక్షన్ కమిటీలో ప్రభుత్వ ప్రతినిధుల నుంచాలన్న ప్రభుత్వ డిమాండ్‌ను కాలేజీల మేనేజిమెంట్లు దిగి వచ్చి అంగీకరించడం లోనే ఇది వ్యక్తమౌతోందన్నారు

కాంగ్రెస్, కేరళ కాంగ్రెస్ విద్యార్థి కార్యకర్తల ఘర్షణ

కొట్టాయం, ఆగస్టు 8

కేరళ కాంగ్రెస్ విద్యార్థులు కళాశాల మేనేజిమెంట్ల కనుకూలంగా సమ్మెచేస్తున్న సందర్భంగా, కేరళ కాంగ్రెస్ అనుకూల విద్యార్థి యూనియన్ కార్యకర్తలకూ కేరళ ప్రదేశ్ కాంగ్రెస్‌కు చెందిన విద్యార్థి సంఘానికి చెందిన కార్యకర్తలకూ మధ్య ఘర్షణ జరిగింది ఇక్కడికు 18 కి మీ దూరంలో ఉన్న పెరున్నైలో ఈ ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది

పరదీప్ రేవులో నౌకానిర్మాణ కేంద్రం

రాజబహదూర్ వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 7

అయిదవ పంచవర్ష ప్రణాళికలో రూపొందించే ముందుగా సాంకేతిక నిపుణుల అంచనాలు ఒకసారి పరిశీలించి పరదీప్ ఓడరేవులో నౌకా నిర్మాణ కేంద్రాన్ని నెలకొల్పే విషయాన్ని పరిశీలిస్తామని కేంద్ర నౌకా, రవాణా శాఖల మంత్రి శ్రీ రాజబహదూర్ నేడిక్కడ ఎతికలవారికి చెప్పారు

ఇటీవల ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పథి తనను కలుసుకొని పరదీప్ ఓడరేవులో నౌకా నిర్మాణ కేంద్రాన్ని నెలకొల్పవలసిందిగా కోరారని శ్రీ రాజబహదూర్ తెలిపారు.

రాబి పంటపై

కేంద్రమంత్రి ఆశలు!

న్యూఢిల్లీ, ఆగస్టు 7

ఇప్పటికి కనుపరచిన ఆసక్తిని బట్టి రాబి పంటలో పాల్గొనబోవు సస్యాన్ని రాబి పంటలో పాల్గొనబోవు సస్యాన్ని ఆశాజనకంగా వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడిక్కడ వ్యక్తపరచారు

పంటపై పరిశీలన ఉత్పాదక శక్తిపైన ఆధారపడి రాను ఆశాజనాన్ని వ్యక్తపరుస్తూ వ్యవసాయ శాఖ మంత్రి చేర్‌సింగ్ నేడు పంటపెట్టి ఉత్పత్తిపై వార్షిక సమీక్షలో ప్రసంగిస్తూ అన్నారు. పంటలు రెగులు మొదలైన వాటిని ఉత్పత్తి చేయడం ద్వారా పొలాలను సిటికొంత లేకుండా చేయాలని అయన పిలుపునిచ్చారు.

పెంపుడులక్ష్మి! ఆపదబాంధవి!!

వచ్చాడు! దోపిడి దొంగలపాలిటి యమడు! పేదల పాలిట దేవుడు!!

సుఖిలింగ్స్

నిజం నిరూపిస్తా

కథా సంగీతం జనకిరామ్ ఎల్లిమ్మకథ

సంగీతం సత్యం

LAKSHMI

Geetha

లక్ష్మి పిలింగ్ సర్కిల్

మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు

రోగోర్ మరియు హెలియోటాక్స్

ఈ ఆధునిక శాస్త్రీయ క్రిమినాశిని* మీ పత్తి, మిరప, కూరగాయలు మరియు వేడుశనగ పంటలను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచగలదు-దీనివలన మీకు అధిక పంటల ద్వారా అధిక ఆదాయం లభించగలదు.

పూర్తి వివరాలకు వ్రాయండి. రాలీస్ ఇండియా లిమిటెడ్ ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ డివిజన్ 21 నేపతిల్ స్ట్రీట్, బొంబాయి-1. మద్రాసు, కలకత్తా, బెంగళూరు నగరాలలో సూచనలు

TATA-FISON RALLIS

* మనుష్యులకు మరియు జంతువులకు నిరపాయకరం.



OBM/9330 TL

బోరింగ్ చేసి మీ నీటి సరఫరా సమస్యను పరిష్కరించండి

అతి సమర్థమైన, తొందరలేని

వాస్ప్ లేక మెయిర్ పంపులు సర్వోపయుక్తమైనవి

డీప్‌వెల్ జెట్ పంపును అమర్చండి.



ముఖ్య లక్షణాలు:

- 50 మిల్లిమీటర్లు లేక ఎక్కువ నడిమి కొలతగల బోరంతు నడుపాయదమైనది.
- 65 మీ. లోతునుండి నీరు తోడి, భూమిపైన 45 మీ. వరకు ఎత్తగలదు.
- దావిమండి 100 మీ. దూరంలో కూడ అమర్చ వచ్చును
- దావిలో కదిలే భాగాలు ఏవి లేవు. నూనె చేయ నక్కరలేదు.

దాల కాలము తొందరలేకుండ పనిచేస్తుంది ఎన్నికలో, అమర్చుటలో, పంపు నిర్వహణలో మా సహాయము తప్పక దొరుకుతుంది.

సంప్రదించండి:

వాటర్ సప్లై స్పెషలిస్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్

2470/74 ఘూమ్ సుంగి రోడ్ సికింద్రాబాద్-1

Dattaram-WS 144 FL

తెలుగులో సోవియట్ బుక్స్

			పేజీలు	ధర
1	పేర్వేరు చక్రాలు	మతియేవ్	20	0-50
	వరంలో నక్షత్రాలు	నికోలాయ్ కొసోవ్	100	2.00
3	చిన్నారి కోడిపుంజు బంగారు మేనిగోను	బోర్సోయ్	24	0-60
4.	కొమ్ముల గొర్రెపిల్ల	షుహార్‌బేకి తిమ్ షెహాలియేవ్	24	0 80
5.	అన్నిటికంటె బలమైన దమరు?	పలే మోసోవ్	40	0 80
6	మొదటి కాజేసిన సూర్యుడు	కొర్నెయ్‌చుకోవస్కి	24	0 50
7	ఉన్నారు ఇలాంటి అబ్బాయిలు	అగ్నిమోవలో	16	0-50
8.	కథలు	గోర్కీ	180	2-40
9.	జమిల్యా	బత్తీ ముతోవ్	100	0 40
10.	తొలి ఉపాధ్యాయుడు	"	104	0-70
11	హానీకేక్స్ పెట్టు బా తాయం పెడతా బా	కాత్యానా మావినా	24	1-00
12	నిత్యజీవితంలో భౌతిక శాస్త్రం !!	యాకొవ్ పెరెల్మాన్	94	3-75
13.	ప్రాచీన ప్రపంచంలో జాతీయ విమోచనోద్యమం	వి ఐ లెనిన్	65	1-40
14	కార్మికవర్గం అంతర్జాతీయత	"	410	2-50
15.	నీలం నోట్‌బుక్	ఇ కజకెవిచ్	185	2-50
16	అతివాద బాల్యచాపల్యమూ - పెటిబూరువా మనస్తత్వమూ	వి. ఐ లెనిన్	44	0-60
17.	మార్క్సిస్టు రాజకీయ ఆర్థిక శాస్త్ర మూలసూత్రాలు	లియోంటివ్	136	4-00
18.	సోవియట్ విద్యాలయాలు - బోధన సమస్యలు	మకరెంకొ	228	3-00
19.	మనం చూడని ప్రపంచం	లెవెరొవ్స్కాత్	208	4-40
0	ప్రేమ జ్యోతి	చెకోవ్‌స్కి	393	4-00
21.	ఆధునిక చరిత్ర	ఎ. వి. ఎఫిమొవ్	603	9-00
22.	తత్వశాస్త్ర సంక్షిప్త చరిత్ర	క్లియబిక్	100	1-70
23	మార్క్సిస్టు తత్వశాస్త్రము	వి. అఫనాసియేవ్	515	5-00
24.	వచ్చాయి మంచి రోజులు	ఎమ్. సెల్‌మాక్	230	3-00

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

ఏ బూరు రోడ్డు - విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్ హౌస్

సుల్తాన్ బజార్ - హైద్రాబాద్

ADMARK

అలీనదేశాలమధ్య ఐక్యత : గయానా విదేశాంగ మంత్రి ఆశాభావం

(పై వార్త పేజీ 7 తరువాయి)

అలీన దేశాల మధ్య మెరుగైన ఐక్యత నాశించేందుకు తమ దేశం సర్వప్రయత్నాలు కృషి చేస్తుందని గయానా విదేశాంగ మంత్రి ఎస్ ఎస్ రాంఫాల్ నేడిక్కడ పి టి ఐ ఒక లేఖలో అన్నారు త్వరలో అలీన దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జార్జిటౌన్ (గయానా)లో జరుగనున్న విషయ